Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం, ఎప్రిల్ 15, 2025 | సంపుటి - 20 | సంచిక 193 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి



### పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజ నర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్,

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

## వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు

### ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది

### మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్



**తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురా యిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది..**

హైదరాబాద్ :

ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్–ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్–ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్– ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించ నున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. మిగతా 2లో



## సన్నబియ్యంతో ఊరంతా పండగ

### వచ్చిన బియ్యంతో వండి వార్చిన ఇల్లాలు

### అందరికీ కడుపారా భోజనం పెట్టిన లక్ష్మీ

### సిద్దిపేట జిల్లా ఘటనపై సిఎం రేవంత్ ఆనందం

### ఇల్లాలు లక్ష్మిని అభినందిస్తూ ట్వీట్

హైదరాబాద్ : ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో సంతోషంలో ఓ ఇల్లాలు తన చుట్టు పక్కల వారికి బంతి భోజనం పెట్టి ఆనందాన్ని ప్రకటించింది. ఇది కాస్తా సిఎం రేవంత్ దృష్టిలో పడడంతో ఆయన ఆ ఇల్లాలును అబినం దించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్క టిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్. రేషన్‌కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీ అమల్లోకి వచ్చింది. ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ 2లో

# ధరణి స్థానంలో భూభారతి

### ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు

### జూన్ 2 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి

### సాంకేతిక సమస్యలు రాకుండా అధ్యయనం

### కొత్త పోర్టల్ ప్రారంభించిన సిఎం రేవంత్

### ధరణి ఓ పీడకల లాంటిదని సిఎం విమర్శలు

హైదరాబాద్ : ధరణికి చెల్లుచీటీ పలికిన ప్రభుత్వం భూభారతి తసుకొచ్చింది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శిల్పకళా వేదికగా సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభమైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగిన మార్పులు చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఈ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు ఆధునీకరించనున్నారు. 2లో

## గచ్చీబౌలి భూముల్లో

# చెట్లను నరకలేదు

### జంతువులను కూడా చంపలేదు

### తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని చెప్పాలి

### మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు తదితరులు



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్ఇపకొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీం కోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చి బౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. 2లో

## మేం రక్షణకు పాటు పడుతుంటే...

# వారు ధ్వంసం చేస్తున్నారు

### హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు

### అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది

### వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్

### హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ




చండీఘడ్ : అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించు కున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం 2లో

## ఎస్సీ వర్గాకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

### మంత్రులు ఉత్తమ్, దామోదర వెల్లడి

3

హైదరాబాద్ : అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసినట్లు– మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఇ

## నేడు సిఎం రేవంత్ అధ్యక్షతన సిఎల్పి భేటీ

### ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేయనున్న రేవంత్

హైదరాబాద్ : ఈ నెల 15న మంగళవారం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నారు.

మిగతా 2లో

## దొరలకు,భూస్వాములకు అనుకూలంగా ధరణి

### అందుకే దానిని బంగాళాఖాతంలో విసరేసాం

### అన్ని రాష్ట్రాల్లో చట్టాలను అధ్యయనం చేసి రూపొదించాం

### రెవెన్యూశ్శాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



2

## పటిష్ట రాజ్యాంగానికి

# పునాది వేసిన అంబేడ్కర్

### ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష

### అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం

### దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్



2లో

హైదరాబాద్ : కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ–ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు



### ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలు

### దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే

### అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక

### రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం

### పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

## అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్‌వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలను సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యం÷-ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు. అంబేద్కర్ నమ్మిన సిద్దాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ- పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు- వస్తయా, ఇయ్యకపోతే సీట్లు- వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబందు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్ర్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు- పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ.12 లక్షలు కాదుకదా రూ.12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ.6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ.2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోడీకి నచ్చదు కానీ రూ.16.50 లక్షల కోట్లు- పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.

## నేడు సిఎం రేవంత్ అధ్యక్షతన సిఎల్‌పి భేటీ

ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ-ఎస్టీ వర్గీకరణపై చర్చ ఉండనుంది. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ విప్‌లు సమాచారమిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రాధాన్యం సంతరించుకున్న సందర్భంలో కాంగ్రెస్ శాసనసభ పక్షం కీలక సమావేశం జరపడం కీలకంగా మారింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ శాసనపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు కీలక ప్రజాహిత పథకాలపై సమీక్ష జరుగనుంది. ఈ సీఎల్పీ సమావేశంలో భూభారతి పథకం, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు పథకం, ఎస్సీ అండ్ ఎస్టీ వర్గీకరణ క్యాటగరైజేషన్ పై చర్చించనున్నారు. ఈ విషయాలే కాక , రాష్ట్రంలో నెలకొన్న ఇతర ప్రాధాన్యమైన అంశాలపై కూడా ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు అభిప్రాయాలు పంచుకోనున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశర చేయనున్న ఈ సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో విశేష ప్రాధాన్యం కలిగినదిగా భావిస్తున్నారు.

# మేం రక్షణకు పాటు పడుతుంటే... వారు ధ్వంసం చేస్తున్నారు

మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోం దని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టికెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ధరణి స్థానంలో భూభారతి

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి ,మేయర్ గద్వాల విజయలక్ష్మి పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ంఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాతుతూ.. ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన వివరాలను రెవిన్యూ సిబ్బందే కాపాడారు.. కానీ గత బీఆర్ఎస్ పాలకులకు ధరణి వచ్చాకే రెవిన్యూ సిబ్బంది దొంగలుగా కనిపించారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపి వేలాది ఎకరాలను కొల్లగొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూచట్టాలను ఉన్నఫళంగా తొలగించి.. ధరణి పోర్టల్ తీసుకొచ్చారని.. ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి అన్ని వివరాలను పొందుపరిచిందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 100 ఏళ్లు భూముల కోసమే పోరాటం జరిగిందని.. నిజాంకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు. పాదయాత్ర సమయంలో రాష్ట్రంలోని భూసమస్యలు తెలుసుకున్నానని.. అప్పుడే ధరణి స్థానంలో కొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వచ్చాక ధరణిని బంగళాఖాతంలో వేస్తామని అనాడే చెప్పాం.. చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను తీసేసి దాని స్థానంలో భూభారతి తీసుకొచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో భూచట్టాలను పరిశీలించాకే భూభారతి చట్టం రూపొందించామని తెలిపారు. అన్ని వర్గాల నుంచి సలహాలు తీసుకున్నాకే దీనిని ప్రారంభించామన్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా 4 మండలాలను తీసుకున్నామన్నారు. ప్రతీ గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే రెవెన్యూ సిబ్బంది ముఖ్యం. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం 100 శాతం నమ్ముతుందని పేర్కొన్నారు. తాము చేసే తప్పులకు రెవెన్యూ సిబ్బందిని బలి చేసే సంస్కృతికి మేం వ్యతిరేకమని స్పష్టం చేశారు. గత సీఎం కేసీఆర్ రెవెన్యూ శాఖను ఎలా దూషించారో చూశాం. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. కానీ రెవెన్యూ సిబ్బంది ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవమని అన్నారు. 69 లక్షల మందికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ రెండు కళ్లలాంటివన్నారు. మనుషులకు ఆధార్ మాదిరిగా భూములకు భూదార్ అని అన్నారు. భూమి హద్దులు నిర్ణయించేంది రెవెన్యూ సిబ్బందేనని.. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రెవెన్యూ సిబ్బంది చూసుకోవాలని సూచించారు. రైతులు పిలిచి భోజనం పెట్టి మాట్లాడేలా రెవెన్యూ సిబ్బంది తీరు ఉండాలని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ప్రతి మండలంలో పర్యటించాల్సిదేనన్నారు. ఇకపోతే ప్రయోగాత్మకంగా 3 మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగు మార్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఎప్పటికప్పుడు పోర్టల్‌ను అప్‌డేట్ చేయనున్నారు. 566 రైతువేదికలలో భూ భారతి పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ చేశారు. భూ భారతి అమలుకు పైలట్ ప్రాజెక్ట్ గా నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇన్నాళ్లు ధరణి పోర్టల్‌లో జరిగిన వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు.. ఇకపై భూభారతి పోర్టల్‌లోనే జరగనున్నాయి. గతంలో ధరణి తీసుకొచ్చిన సమయంలో భూముల లావాదేవీలకు కొన్నిరోజుల పాటు ఆటంకం ఏర్పడగా, ఈసారి అలాంటి ఇబ్బందులేవీ లేకుండా ప్లాన్ చేశారు. ధరణిలో ఎలాంటి సేవలు అందాయో, ఇప్పుడు అవన్నీ భూభారతిలోనూ యథావిధిగా అందనున్నాయి. భూములకు సంబంధించి తాజా సమాచారం అలాగే ఉండనుంది. ఎలాంటి మార్పులు ఉండవు. అయితే రైతులకు అర్థమయ్యేలా ఇంతకుముందు ఉన్న 33 మాడ్యూల్స్‌ను ఆరుకు కుదించారు. యూజర్ ఫ్రెండ్లీగా వెబ్ పోర్టల్‌ను తీసుకురావడమే కాకుండా ఇతర టెక్నికల్ సమస్యలను తొలగించారు. భూభారతి చట్టాన్ని పోయినేడాది డిసెంబర్‌లో ప్రభుత్వం తీసుకొచ్చింది. దీన్ని అమలు చేసేందుకు అవసరమైన గైడ్‌లైన్స్ రెడీ చేసి, ఏప్రిల్ 14 నుంచి దశలవారీగా అమలు÷-లోకి తీసుకుని వచ్చింది. చట్టంలోని అన్ని అంశాలను ఒకేసారి అమలు చేస్తే మళ్లీ సమస్యలు వచ్చే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వం.. ఒక్కొక్కటిగా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ చట్టంలో మొత్తం 23 అంశాలు ఉన్నాయి. ప్రతి సెక్షన్ అత్యంత కీలకంగా ఉంది. ప్రతిదీ వెబ్ పోర్టల్‌కు లింక్ చేయాల్సి ఉంటుంది. దీంతో ముందుగా సులువుగా ఉన్న వాటన్నింటినీ అమలు చేయనున్నారు. ఆ తర్వాత టెక్నాలజీని జోడించి, ఒక్కోదాన్ని అమలు చేసుకుంటూ వెళ్లనున్నారు. ఇప్పుడైతే రాష్ట్రవ్యాప్తంగా పోర్టల్ అందుబాటు-లోకి వస్తుంది. ఇకపై అందులోనే భూముల కొనుగోళ్లు, అమ్మకాలు జరుగుతాయి.. అయితే భూభారతి చట్టం అమలు, పోర్టల్ నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా? అనేది తెలుసుకునేందుకు మూడు మండలాల్లో అధ్యయనం చేయనున్నారు. ఇందుకోసం నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్ రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మండలాల్లో వంద శాతం భూసమస్యలను పరిష్కరించే విధంగా ముందుకెళ్తున్నది. ఇంతకుముందు ధరణిలా కాకుండా రైతులు తమ భూమి వివరాలను తేలిగ్గా తెలుసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించారు.

# గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్‌సియూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు. ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందంటూ కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీ-ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సన్నబియ్యంతో ఊరంతా పండగ

పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు వస్తున్న దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రతీ రేషన్‌కార్డుదారునికి ఆరు కిలోల చెప్పున్న సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం రావడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల భద్రాచలంలో సిఎం ఒ పేద ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం రుచి చూశారు. తాజాగా సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్‌కార్డు ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా తన చుట్టుపక్కల వారికి బంతిభోజనం పెట్టింది. సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళకు రేషన్‌కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చింది. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం వస్తుండగా.. ఇప్పుడు సన్న బియ్యం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. అంతటితో ఆగకుండా తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఊరందిరినీ పిలిచి సహపంక్తి భోజనం పెట్టింది. దీంతో ఆ ఊరి ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కడుపారా తిన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. దీంతో లక్ష్మిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ తెలియజేశారు. 'సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన కూతురి లక్ష్మికి నా ప్రత్యేక అభినందనలు. తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఆమె ఊరందరికి సహపంక్తి భోజనం పెట్టి, ఈ పథకం పేదల జీవితాల్లో ఎంతటి ఆనందాన్ని నింపిందో చెప్పే ప్రయత్నం చేసింది. సన్నబియ్యం లబ్ధిదారులే మా ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లు' అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా లక్ష్మి చేసిన పనికి నెటిజన్లు కూడా ఆమెను అభినందిస్తున్నారు.

# అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

గుంటూరు : అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు- భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం.. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు-ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేద్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను.. చిన్న రేకుల ఇంట్లో ఉంటు-న్నారు.. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు.. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది.. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ-4 కార్యక్రమం అన్నారు. ఇక, ప్రతినెలా మీటింగులు పెట్టాం.. గ్రామంలో ఎక్కడా దళితులపై దాడులు జరగకూడదని ఆదేశించాను.. ఇప్పుడు ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు.. భవిష్యత్తులో ఎస్సీల పిల్లలందరూ చదువుకునేలా చూస్తాం.. రత్నలత తండ్రి ఎంత ఆనందంగా ఉన్నారో చూశాం.. కూతురు విదేశంలో ఉద్యోగం చేస్తున్నదుకు సంతోషంగా ఉందన్నారని చంద్రబాబు తెలిపారు.

# దొరలకు,భూస్వాములకు అనుకూలంగా ధరణి

హైదరాబాద్ : గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు. 'భూ భారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని ఆరోపించారు. ధరణి ఆరాచకాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తెచ్చాం. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని పక్కన పడేశాం. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశాం. వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి.. ఉత్తమ చట్టం రూపొందించాం. హరీశ్‌రావు వంటి నేతల సూచనలు కూడా స్వీకరించాం. ముసాయిదాను మేధావులు, రైతుల ముందు పెట్టామని పొంగులేటి తెలిపారు. దొరల కోసం నాడు కేసీఆర్ ధరణి తెచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ధరణితో సామాన్యులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఆనాటి దొరలు తెచ్చిన చట్టం వారి స్వార్థం కోసం తెచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్నం..వేశామన్నారు. ధరణితో కంటిమీద కుణుకులేకుండా చేశారన్నారు. కేసీఆర్ పేరుకు ధరణి చట్టం తెచ్చారు కానీ రూల్స్ లేవన్నారు. దొరకు తెల్లవారుజామున ఏ ఆలోచన వస్తే అదే రూల్ అని సెటైర్ వేశారు. వీఆర్వో, వీఆర్ ఏలు చెప్పినట్టు- వినలేదని కేసీఆర్ అందరినీ తొలగించారు. భూభారతి చట్టంతో అధికారులు అహర్నిశలు కష్టపడ్డారు. కలెక్టర్ల దగ్గరున్న కొన్ని పవర్స్ ను కింది అధికారులకు ఇచ్చాం.

# మహనీయుని ఆశయాలు కొనసాగిస్తాం

- భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి
- పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో వారి నివాసంలో సోమవారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఘన నివాళి అర్పించారు. సమాజ పరిరక్షణకు తన జీవితాన్నే అంకితం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, ఆయన ఆవిర్భావ దినాన్ని ఘనంగా నిర్వహించి డా. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని అసమానతలనూ రూపుమాపి మాతృభూమి శ్రేయస్సు కోసం కృషి కృషిచేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, మహనీయుడి ఆశయాలను కొనసాగిస్తామని, సామాజిక న్యాయం, సమానత్వ సాధన కోసం ఆయన ఆదర్శాలను అనుసరించాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం, న్యాయం, విద్యా అభివృద్ధి వంటి అంశాల్లో అంబేద్కర్ ప్రవేశపెట్టిన సిద్ధాంతాలు నేటికీ సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నాయి. పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆయన కలల భారతదేశంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం అని పేర్కొన్నారు.. అదే విధంగా, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహానేతలను గుర్తు చేసుకోవడం ఒకవైపు, వారి ఆలోచనలను ప్రాజెక్టులుగా మార్చి ప్రజలకు మేలు చేసే విధంగా అమలు చేయడం మరోవైపు అవసరం. డా. అంబేద్కర్ జీవితం ప్రతి నాయకుడికి మార్గదర్శకంగా ఉండాలి అని తెలిపారు.



# బిఆర్.అంబేద్కర్‌కు కార్మిక నాయకుల నివాళులు







**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక సిఐటియు కార్యాలయంలో సోమవారం భారత రాజ్యాంగ కర్త బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో యూనియన్ నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. మహనీయులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే కొన్ని వర్గాలకు సంబంధించిన వారు కాదని, అన్ని వర్గాల వారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్, నాయకులు ఉల్లి మొగిలి, ఎస్. వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో సోమవారం యూనియన్ నాయకులు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఉదయం ఏర్పాటుచేసిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నవభారత వికాసానికి బాటలు వేసిన, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ములు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బు శ్రీనివాస్ రెడ్డి, ముసుకుల అనిల్ రెడ్డి, వెంకటేష్, తిరుపతి, గెల్లు సదయ్య, బోయిన రాములు, రాకేష్, నరేష్, చౌడ శ్రీనివాస్, కమలాకర్, రమేష్, శ్రీనివాస్, మనోజ్, సంపత్, సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సింగరేణి రామగుండం రెండవ ఏరియా సెక్యూరిటీ సిబ్బంది సోమవారం బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఏరియా సెక్యూరిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ విభాగం ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిట్ కార్యదర్శి అరుకాల శ్రీనివాస్, బొక్కల శ్రీనివాస్, కార్మిక నాయకులు వాసంశెట్టి మార్కండేయ, ఏ. నర్సయ్య, లచ్చయ్య, నీలం రవి, ఐ. శ్రీనివాస్, బంగారు స్వామి, ఎం. శ్రీహరి, రాజలింగం సల్లం శ్రీనివాస్, మహేందర్, టీచర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ర్యాలీ నిర్వహించి.. అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు





**శామీర్ పేట, ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్) :** గ్రామంలో గల్లి గల్లి ర్యాలీ నిర్వహించి.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం మూడు చింతలపల్లి మండల కేంద్రంలో దళిత సంఘం ఆధ్వర్యంలో నాయకుల సహకారంతో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపల్లి ఎమ్మార్వో వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారిని స్మరిస్తూ అంబేద్కర్ భారతదేశ ప్రతి ఇంటి బిడ్డ వారిని భారత దేశంలోనే కాదు యావత్ ప్రపంచం గుర్తుపెట్టుకునేలా అప్పటి వాల్మీకి రాసిన రామాయణంల.. యావత్ భారతీయులందరిని ఏకం చేసేలా రాజ్యాంగం బుక్కుని రచించి భారతీయుల మనసులో నిలిచిపోయాను అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి, బాలరాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జామురవి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్లు వెంకటరమణారెడ్డి, అత్వెల్లి మురళి గౌడ్, మాజీ వార్డు సభ్యులు వేణుగోపాలరావు, రాజేంద్రప్రసాద్ గౌడ్, బూరుగు యాదగిరి, వెంకటేష్, మాజీ ఎంపీటీసీ నాగరాజు, మాజీ సర్పంచ్ కృపాకర్ రెడ్డి, కాగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, కాగ్రెస్ నాయకులు జెర్రిపోతుల నర్సింలు, గంగిశెట్టి గణేష్ బాబు, అంబేద్కర్ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు బాబు, మాజి అధ్యక్షుడు బూరుగు సురేష్, నాయకులు ఇరుమయ్య, కొత్త బాబు, కొంపల్లి విజయ్, దళిత సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**కాటారం, ఏప్రిల్ -14:(ది క్రైమ్ న్యూస్):** కాటారం మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వజయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నేతకాని కులసంఘం నాయకులు కలసి గారె పల్లి ప్రధాన కూడలిలో ఉన్నఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ చిత్రంలో రాష్ట్ర నాయకులు కొండగుర్ల గట్టయ్య, జిల్లా నాయకులు జాడి శ్రీశైలం, పలిమల రాజబాబు మండల నాయకులు గాలి సదవలి, బీరెల్లి రాజయ్య, పాగే రజాకర్ ఉన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు

- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి





**శామీర్ పేట కలెక్టరేట్, ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్) :** దళితులు గిరిజనులు వెనుకబడిన కులాల వారికి హక్కులు కల్పించి సార్వభౌమాధికారాన్ని దక్కించేందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించిన శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కొనియాడారు. సోమవారం అల్వాల్ లోని వెంకటాపురం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలను పెట్టుకోవడం కాదని ఆయన ఇచ్చిన రాజ్యాంగంలోని అంశాలను పాటిస్తూ వారి అడుగుజాడలలో నడవాలని అన్నారు. ఈరోజు యావత్ భారతదేశం ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటుందన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం లోని రిజర్వేషన్ల ద్వారా సమాజంలో సమానత్వం కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి అధ్యక్షురాలు గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలలో ముఖ్యమైనది కుల మత నిర్మూలన గావించిన సమ సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆమె అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని రిజర్వేషన్ల వలన ఈరోజు బడుగు బలహీన వర్గాల వారు కూడా రాజకీయ వ్యాపార ఆర్థిక రంగాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. వెంకటాపురం గడ్డమీద ఎంతోమంది వివిధ వర్గాలలో నాయకులుగా ఎదిగారన్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ఆయన అందించిన రాజ్యాంగంలోని అంశాలను అమలయేలా చూడాలని అన్నారు. ఈరోజు జిల్లా స్థాయిలో మల్కాజ్గిరి నియోజకవర్గం లో అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకోవాలని ఎంతో హర్షనీయమన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు వెనుకబడిన వారికి అందించే పథకాలపై ప్రజలలో ప్రాచుర్యం కల్పించి వారికి లబ్ధి చేకూరేలా సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ బాధ్యతగావ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ కళాకారులు ఆలపించిన అంబేద్కర్ పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. దళితుల అభ్యున్నతికి కృషి చేసిన వారికి దళిత రత్న అవార్డులు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలోడిసిపి కోటిరెడ్డి, కార్పొరేటర్లు సవిత అనిల్, జితేందర్ నాథ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ఆర్డిఓ శ్యాం ప్రసాద్, డి ఎస్ డబ్ల్యూ వినోద్, ఏఎస్డబ్ల్యు పాండు, ఎమ్మార్వో రాములు,కులసంఘాలనేతలు, వెంకటేశ్వర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## రాజ్యాంగ రిజర్వేషన్లు ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణకు పోరాడుదాం

- కె వి పి ఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ పరిరక్షణకై సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జండా చౌరస్తా నుండి బస్టాండ్ వరకు కెవిపిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటికి కూడా కుల వ్యవస్థ రాజ్యమేలుతున్న పరిస్థితి ఉందని, కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మతం కులం పేరుతో ఘర్షణలు పెట్టి పబ్బం గడుపుతుందన్నారు. దేశంలో దళితులపై దాడులు హత్యలు అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని, ముఖ్యంగా బిజెపి పాలిత ప్రాంతాలలో ఈ దాడులు మరింత ఎక్కువగా జరుగుతున్నాయి మనదేశంలో ఏడాదికి సుమారు 60 వేల దళితులపైన దాడులు జరుగుతున్నట్టుగా వివిధ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయడం జరుగుతుందని, ఒక 2024 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 1000 మందిని కులం పేరుతో చంపేసిన పరిస్థితి మనదేశంలో ఉంది భారతదేశంలో ఇంకా కూడా కుల రాక్షసి రాజమలుతున్నట్టు కనబడుతుంది దీనికి కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆద్యం పోసే విధంగా పరిపాలన చేస్తుంది రిజర్వేషన్ రద్దు చేసే కుట్ర చేస్తుంది దాంట్లో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయి అన్న ఒక ఆలోచనతో ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పే ప్రయత్నం చేస్తుంది అలాగే భారత రాజ్యాంగాన్ని మార్చేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుంది వీటన్నిటిని తిప్పి కొట్టి రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం కోసం భారతదేశ ప్రజలందరూ అంబేద్కర్ గారి జయంతి స్పూర్తితో పోరాడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మొదుంపల్లి శ్రావణ్, సిపెల్లి రవీందర్, జిల్లాల ప్రశాంత్ బాలసాని లెనిన్,అరికిల్ల రామలక్ష్మి, కుమ్మరి నవీన్, రాజు,శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కరును అవమానించిన కాంగ్రెసుకు గుణపాఠం తప్పదు

- ఆయన అలోచన విధానం అత్యుత్తతం
- బడుగుల అభివృద్ధికోసం అంబేద్కర్ ఎనలేని కృషి
- బిజెపి ఆద్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రపంచంలోనే అతి గొప్ప మేధావిగా అంబేద్కర్ నిలిచారని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రాంసింగ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం రాంసింగ్ మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తిని ఒక మతానికో, కులానికో నాయకుడిగా చేయడం విచారకరమన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాలు కూడా అంబేద్కర్ ఆలోచన విధాలను అనుసరిస్తున్నదని గుర్తు చేశారు. భారత ప్రధానిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత అంబేద్కరు పేరిట ఐదు ప్రదేశాల్లో స్మృతిచిహ్నాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక ప్రదర్శన తీర్థాలుగా మలిచారని తెలిపారు. అంబేద్కర్ జయంతి రోజున సెలవుదినంగా ప్రకటించిన ఘనత నరేంద్రమోదీకి దక్కుతుందన్నారు. అంబేద్కర్ జీవితం ప్రతి మనిషికి ఆదర్శమని అట్టడుగుస్థాయి నుండి అత్యున్నత స్థాయికి ఎదిగిన ఆయన జీవితం ఎందరికో స్పూర్తిదాయకమని స్పష్టం చేశారు. దేశభక్తితో కూడిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని రాంసింగ్ స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో పల్లె సదానందం, వెల్లంపల్లి శ్రీనివాసరావు, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, జంగ చక్రధర్ రెడ్డి, గనెబోయిన రాజేందర్, కొమిరిశెట్టి రమేష్, మౌఠం నర్సింగం, మంథని క్రిష్ణ, కుక్క వంశీ, మేరుగు రవీందర్, రేవెల్లి సందీప్, తూడి రవీందర్, ముస్త్యాల సంతోష్, మోర మనోహర్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, ధర్మశాస్త్ర పండితుడు, అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, స్వతంత్ర భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి జయంతి ఉత్సవాలలో పాల్గొని ఘనంగా నివాళులర్పించిన జగిత్యాల బీసీ సంక్షేమ సంఘం నాయకులు... ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పించారు. భారతదేశంలో రాజ్యాంగం ఉన్నంతవరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు మనవెంటే ఉంటారని అన్నారు. వారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి జయతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమం ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, హక్కుల కోసం పోరాడేందుకు మనలో స్పూర్తిని నింపిన మహానేత జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## సంపాదకీయం

# అంబేడ్కర్ ఆశయాలరకు తూట్లు !

అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. నిజంగానే మనం అంబేడ్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమానాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్చరించ కుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాఢ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మోహాన పడేసి దళితజన ఉద్ధరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబందు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా.. ఓహో అంటూ కాలం గడుపు తున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేడ్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్ధించాడు. ఆనాడే అంబేడ్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేడ్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం. కులరహిత సమాజం సాధించగలం.

# రాజ్యాంగ రచనతో బృత్తర కార్యక్రమం



## అంబేడ్కర్ పుస్తకాలు నేటికీ ప్రామాణికం

## ప్రధాని కాకుండా అడ్డుకున్నదెవరు?

న్యూఢిల్లీ : రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా, మంత్రివర్గ సభ్యుడిగా అంబేద్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమైనది. ఆయన రాజ్యాంగ భారాన్నంతా ఒక్కడే తన భుజస్కంధాలపై మోసాడు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా అంబేద్కర్ విశేషంగా శ్రమించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. నాటి కేంద్రమంత్రి టి.టి కృష్ణమాచారి ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ 'రాజ్యాంగ రచనా సంఘంలో నియమితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో వుండి పోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుందనటంలో ఏలాంటి సందేహం లేదన్నాడు. కేంద్ర మంత్రిమండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశాడు. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుడుతూ అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రొవిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్దా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశాడు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడిగా పేరొందారు. అంబేద్కర్ స్మృతికి నివాళు లర్పిస్తూ, ఆ మహనీయునికి ' భారతరత్న ' అవార్డును భారత ప్రభుత్వం ప్రకటించింది. ఇక లోతుల్లోకి వెళితే.. అంబేద్కర్ ఎదుర్కొన్న వర్ణవివక్ష అంతాఇంతా కాదు. ఆయన జీవితమే అనుభవ పాఠంగా మారింది. స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్‌ను ప్రధానిని చేసివుంటే దేశ పరిస్థితి మరోటా ఉండేది. గాంధీ సైతం ఈ విషయంలో అంబేద్కర్‌ను పక్కన పెట్టారనే చెప్పాలి. నెహ్రూ ప్రభావంతో ఆయన సుభాస్ చంద్రబోస్‌ను, స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్‌ను పక్కన పెట్టారు. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠీ పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు. బాలగంగాధర్ తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండేవాడు కాదంటాడు. అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశాడు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో దీన్ని బట్టి తెలుసుకోవచ్చు. అయితే అంటరాని వారుగా చూడబడుతున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజ బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని అటువంటి వారిని ఇతర వర్ణాల వారందరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఇలా కుల, అంటరానితన సమస్యకు గాంధీ సామాజిక, సాంస్కృతిక పరిష్కారం చూపగా అంబేద్కర్ ఈ విషయంలో గాంధీతో విభేదించాడు. ఎందుకంటే దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో ఈనాడు చూస్తున్నాం. దీనిని ఆనాడే అంబేద్కర్ మహాశయుడు ఊహించి ఉంటాడు. అందుకే ఆనాడే గాంధీతో అంబేద్కర్ విభేదించాడు. నిజానికి ఆనాడే గాంధీ చిత్తశుద్ధితో ప్రయత్నం చేసివుంటే ఇవాళ సమాజం ఇంకెంతో ముందుకు..అంటే అంబేద్కర్ ఆశించిన విధంగా పోయి వుండేది. గాంధీజీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచు కున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని ప్రకటించాడు. బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచానన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరిపోసింది. నిజానికి ఆయన అనుభవించిన కులవివక్ష కారణంగానే పట్టుదలతో సమాజంలో ముందుకు రాగలిగాడు. ఆయన అనుసరించిన లేదా ప్రవచించిన మార్గం సాకారం కావాలంటే దళితుల కు అధికారం దక్కాలి. వారు ధైర్యంగా పాలకులుగా నిలబడగలగాలి. అగ్రవర్ణాల పెత్తనంలో వారు మగ్గినంత కాలం ఈ దేశంలో కులవ్యవస్థ పోదు. కులరహిత సమాజం కోసం గట్టిగా పోరాడాలి. భారత సమాజంలో ఇంకా కులవ్యవస్థను ప్రోత్సహించే చర్యలకు మంగళం పాడాలి. అప్పుడే ఆర్థిక అసమానతలు లేని భారత్ ఉద్భవిస్తుంది. అదే అంబేద్కర్‌కు మనమిచ్చే నివాళి అవుతుంది.

# దళితులంటే అప్పట్లో ఛీత్కారమే

## అంబేడ్కర్‌కూ తప్పని అవమానాలు

ముంబై : 1927లోనే మహాద్‌లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర గుజరాత్‌ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహాద్ చెరువులోని నీటిని త్రాగేందుకు వీలు లేని కాలమది. అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేదు. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారు. ఈ సంఘటన మహారాష్ట్రంలో సంచలనం కలిగించింది. 1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాలు మహారాష్ట్ర అంతటా గొప్పగా జరిగాయి. కొలాబాలోని ఉత్సవ సంఘాధ్యక్షుడుగా ఉన్న బ్రాహ్మణుడైన పలాయ శాస్త్రి అంబేద్కర్‌ను సాదరంగా ఆహ్వానించాడు. ఆ ఉత్సవాలలో అంబేద్కర్ ప్రసంగిస్తూ పీష్వాల సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణం అస్పృశ్యతను పాటించడమే అన్నాడు. ఈ ఒక్క మాట చూస్తే ఆనాడు అస్పృశ్యత ఎంత విశృంఖలంగా ఉందో చెప్పవచ్చు. బాల్యంలో అంబేద్కర్ ఎదుర్కొన్న అంటరానితన సమస్య అంతా ఇంతా కాదు. ఆనాడు మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించిన కాలమది. వేసవిసెలవుల్లో మామగారున్న గోరెగావ్‌కు భీమ్‌రావ్, అన్న, మేనల్లుళ్ళతో పాటు వెళ్ళాడు. అనుకున్నట్లు, మామ స్టేషన్‌కు రాలేకపోయారు. స్టేషన్ నుండి, గ్రామానికి వెళ్ళటానికి బండిని కుదుర్చుకున్నాడు. కొంత దూరం వెళ్లిన తర్వాత బండివాడికి, వీళ్ళు మెహర్ కులస్థులని తెలిసింది. అందరినీ బండి నుండి దిగమన్నాడు. ఎండాకాలం. పిల్లలు ఆ బండివాణ్ణి బతిమాలుకొన్నారు. రెండింతలు బాడుగ ఇస్తామన్నారు. భీమ్‌రావ్ అన్న బండి తోలేటట్లు, బండివాడు నడచి వచ్చేటట్లు మాట్లాడుకున్నారు. ఆకలి దప్పులతో అలమటిస్తూ అర్ధరాత్రికి గోరేగావ్ చేరారు పిల్లలు. వీధికుళాయి నీరు తాగుతూ వున్న భీమ్‌రావ్‌ను కొట్టి మంచినీరు త్రాగకుండా గెంటివేశారు. కులంపేర భీమ్‌రావ్‌ను అవమానాలకు గురిచేశారు. 16వ ఏటనే పెద్దలు అంబేద్కర్‌కు పెళ్ళి చేశారు. అంబేద్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబా నికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్ళి చేసుకున్నాడు. మొదటి భార్య 1935లో మరణించింది. 1956 అక్టోబరు 14న నాగ్‌పూర్‌లో అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించాడు. రామ్‌జీ సతారా వదలి పిల్లల చదువు కోసం బొంబాయి చేరాడు. భీమ్‌రావ్ ఎల్‌ఫిన్‌స్టన్ హైస్కూల్‌లో చేరి మెట్రిక్యులేషన్ పాసయ్యాడు. సంస్కృతం చదువుకోవాలని ఆశించాడు. కులం అడ్డు వచ్చింది. ఇష్టంలేకున్నా పర్షియన్ భాష చదివాడు. బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో నెగ్గాడు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పై చదువులు చదవాలన్న పట్టుదలవల్ల ఉద్యోగంలో చేరలేదు. మహారాజుకు తన కోరికను తెలిపాడు. విదేశంలో చదువు పూర్తిచేసిన తరువాత బరోడా సంస్థానంలో పదేళ్లు పనిచేసే షరతుపై 1913లో రాజాగారి ఆర్థిక సహాయం అందుకొని కొలంబియా విశ్వవిద్యాలయం చేరాడు. 1915లో ఎం.ఏ. 1916లో పి.హెచ్.డి. డిగ్రీలను సంపాదించాడు. ఆనాటి సిద్ధాంత వ్యాసమే పదేళ్ల తర్వాత 'ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్సస్ ఇన్ ఇండియా' అను పేరుతో ప్రచురించబడింది. 1917 లో డాక్టర్ అంబేద్కర్‌గా స్వదేశం వచ్చాడు. అప్పటికాతని వయస్సు 27 ఏళ్లు. అస్పృశ్యుడొకడు అంతగొప్ప పేరు సంపాదించుకోవటం ఆనాటి అగ్రవర్ణాలవారికి ఆశ్చర్యం కల్గించింది. ఒప్పందం మేరకు మహారాజాగారి మిలిటరీ కార్యదర్శి అయ్యాడు. కాని ఆఫీసులో నౌకర్లు కాగితాలు ఆయన బల్లపై ఎత్తివేసేవారు! కొల్హాపూర్ మహారాజు సాహూ మహారాజ్ అస్పృశ్యతా నివారణకెంతో కృషి చేస్తుండేవాడు. మహారాజా సహాయంతో అంబేద్కర్ 'మూక నాయక్' అనే పక్షపత్రిక సంపాదకత్వం వహించాడు. సాహు మహారాజు ఆర్థిక సహాయంచేసి అంబేద్కర్ ని పై చదువులకి విదేశాలకు పంపించిండు. 32 సంవత్సరాల వయసులో డా.అంబేద్కర్, బార్-ఎట్-లా, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కాని ఆఫీసు జవానులు కూడా ఈయనను అస్పృశ్యుడుగా చూచారు. ఆ తరవాత జరిగిన పరిణమాలు అంబేద్కర్‌ను గొప్ప నేతగా అంతా గౌరవించారు.


# రామానుజుల దళిత జనోద్ధరణ

## ఆళ్వారుల్లో వారికే పెద్దపీట

హైదరాబాద్ : ఇటీవల హైదరాబాద్ ముచ్చింతల్‌లో సమతామూర్తి రామానుజల విగ్రహావిష్కరణతో ఆయన గొప్పతనమేంటో ప్రపంచానికి తెలిసే అవకాశం వచ్చింది. నిజానికి తమిళనాట అప్పట్లో కులాచారాలు బలంగా ఉండేవి. ఆ కాలంలోనే దళితజనోద్ధరణకు రామానుజులు విశేషంగా కృషి చేశారు. చాపకూడు సహా దళితులను ఆళ్వారులుగా స్వీకరించి వారికి మంత్రోపదేశం ఇచ్చారు. అలా చేరిన వారిలో అగ్రగణ్యులు దళితులే. ఇలా రామానుజా చార్యుల వారు ఆనాడే సంఘసంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడూ విభిన్నంగా ఆలోచించే ఆయన ఓ రకంగా సంస్కరణ వాది. ఆనాడే అస్పృశ్యతను వ్యతిరేకించారు. ఆయన నిర్మించిన ఆచార్య పరంపరలో దళితులుకూడా ఉన్నారు. చాపకూడు అంటే సహపంక్తి భోజనాన్ని ఆనాడే ఏర్పాటు చేసి ఆచరించి చూపారు. నేర్చుకోవాలన్న తపన ఉన్నవారు ఎవరైనా కులాలకు అతీతంగా ఆహ్వానించారు. అలా వచ్చిన వారు ఎందరో ఆయన శిష్యగణంగా ఉండిపోయారు. ఆకాలంలో ఆడవారికి, బ్రాహ్మణేతరులకి ఉపదేశం అనేదే లేదు. విలువైన మంత్రాలను ఇతరకుల ఉపదేశించకుండా ఉంటే, విలువైనవి మన వద్ద ఉండి కూడా నష్టం ఎందుకు పొందాలి అని రామానుజాచార్యుల వారు ఆనాడే ఆలోచన చేశారు. రుచి ఉన్న వారికి, మేము కూడా బాగుపడతాం, నాకూ తెల్సుకోవాలని ఉంది అనే వారందరికీ అందించాలి అని ఆచార్య పరంపర ఏర్పాటు చేసారు. అలా ఆయన సంస్కరణలకు శ్రీకరాం చుట్టారు. తనవరకు తీసుకుంటే సుమారు 40 సంవత్సరాలు దాటి, సన్యాసాశ్రమాన్ని స్వీకరించిన జ్ఞాని అయి ఉన్నప్పటికీ చరమ శ్లోకలో ఉన్న గంభీరమైన తాత్పర్యాన్ని తెలుసుకోవడానికి 300 మైళ్ల దూరంలో ఉన్న ఆచార్యుడి వద్దకి నడిచి 18 సార్లు వెళ్తే కానీ అవకాశం లభించలేదు. నాలాంటికే అంత కష్టంగా లభిస్తే సామాన్యులకు మంత్ర ఉపదేశం జరిగే ప్రశ్నే రాదు. అందుకే రామానుజాచార్యుల వారు ఇంత కష్టంగా ఉన్నా మనకే లభించకపోతే మనకు జరిగే నష్టం ఏంతో కదా అని ఆలోచన చేశారు. అట్లా అష్టాక్షరీ, ద్వయ మంత్రం, చరమ శ్లోకాన్ని ఒకేసారి ఉపదేశంగా అందేట్టు చేసారు.

# కుటుంబ బంధం అవసరం !

తిరుమల : ఆవు తనకు కట్టిన పలుపుతాడు తెంచుకొని వెళ్ళిపోవాలనుకుని అటు, ఇటు చుట్టూ తిరుగుతుంది. చివరకు తన పరిధి తాను తెలుసుకుని చతికిలపడుతుంది. మన నిస్సహాయతను మనం తెలుసుకోవాలి. అదే సమయంలో మనల్ని ఇలా ఉంచినవాడి గొప్పదనాన్ని గ్రహించాలి. ఎవరిమీదో కోపం వస్తుంది. ఎందుకో కోపం వస్తుంది. పారిపోవాలని అనిపిస్తుంది. తాళ్లతో కట్టి బంధించరెవరూ! అయినా వెళ్ళలేం. ఎందుకు, ఎవరు మనల్ని ఆపుతున్నారో తెలియదు.చూసిన ముఖాలే చూస్తూ, ఆడిన మాటలే ఆడుతూ, అదే తిండి తింటూ, నిద్రపోతూ తెల్లవారి లేచి మరో కొత్త సూర్యుడి కోసం ఎదురు చూస్తాం. ఇదే బంధం. మౌలికంగా మనిషి బతకడంలోనే బంధం ఉంది. అందం ఉంది. బంధాలు అందంగా ఉంటాయి. అవి ఇనుప గొలుసులైతేనేం, బంగారు గొలుసులైతేనేం- బంధాలు బయటకు కనిపించవు. తల్లి వెంట బిడ్డ, బిడ్డ వెంట తల్లి... ఆ బిడ్డ ఎదిగి తల్లి... అలా అందరూ కలిసి కుటుంబం. ఈ కుటుంబాలన్నీ ఈశ్వరుడివే.పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు మనసు వైరాగ్యానికి గురి అయినప్పుడు తట్టా బుట్టా సర్దుకుని ఎక్కడికైనా వెళ్ళిపోదాం అనిపిస్తుంది. కానీ, అంతలోనే ఆగిపోవాలి అనిపిస్తుంది. కనపడకుండా ఆపేదెవరని ఆలోచిస్తే- మనవాళ్లే కాదు... మనమధ్యలో ఉండే బంధమే అనిపిస్తుంది. కుటుంబ బంధం అంత బలమైనది. అందులోనే అందం, ఆనందం ఉంది.



ఆధ్యాత్మికం

# దేశభక్తితో కూడిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

## - ఏబివిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అంబేద్కర్ జీవితం ప్రతి మనిషికి ఆదర్శమని అట్టడుగుస్థాయి నుండి అత్యున్నత స్థాయికి ఎదిగిన ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, దేశభక్తితో కూడిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని గాలికి వదిలేసి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకోసం అంబేద్కరును ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. జాతీయ నాయకుడైన అంబేద్కరును కొందరు తమ స్వార్ధ రాజకీయాలకోసం ఒక జాతికి చెందిన నాయకుడిగా చిత్రీకరించి పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరవింద, విక్రాంత్, సాయితేజ, గణేష్ సాయిముకుంద, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**పెగడపల్లి, ఏప్రిల్, 14 (ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని కీచులాటపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలో ఎస్సీ కాలనీవాసులు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, సంఘం అధ్యక్షుడు ఇరుగురాల అజయ్, ఇరుగురాల లక్ష్మణ్, రామగిరి రాజశేఖర్, తాటికొండ నరేందర్,దీకొండఅజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డుకు ఘన సన్మానం



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పోలీస్ శాఖలో గత 41 సంవత్సరాలుగా హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన జి.రాజలింగును రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న జి.రాజలింగుకు సిపి అంబర్ కిషోర్ ఝా పూలమాల వేసి, శాలువా కప్పి సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, ఆర్ఐ హోంగార్డ్స్ వామన మూర్తి తదితరులున్నారు.

# ఆదర్శలో అలరించిన వార్షికోత్సవ వేడుకలు





**భూపాలపల్లి/కాటారం/ఏప్రిల్ -14:(ది క్రైమ్ న్యూస్):** కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ లో ఆదివారం రాత్రి నిర్వహించిన 36వ వార్షికోత్సవ వేడుకలు అలరించాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను, మెడల్స్ ను తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. యూకేజీ విద్యార్థులు ప్రీస్కూల్ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అలరించాయి. ఈ సందర్భంగా ఆదర్శ విద్యా సంస్థల అధినేత జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. గత 35 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ విద్యనందిస్తూ ఎంతో మంది విద్యార్థులను దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో నిలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన దిశగా అందరు కృషి చేయాలి

◆ ప్రపంచ మేధావి భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ ◆ విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థాయి సాధ్యం ◆ బస్టాండ్ చౌరస్తా ను అంబేద్కర్ కూడలిగా నామకరణం చేయాలి ◆ దసరా నాటికి పెద్దపల్లిలో బస్సు డిపో ప్రారంభానికి కృషి ◆ 9 మంది కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రోత్సాహకం క్రింద 22.5 లక్షల పంపిణీ ◆ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం అందరం కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తెలిపారు. సోమవారం రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతినీ పురస్కరించుకొని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, ప్రపంచంలోని 102 దేశాల వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని, ఇంత గొప్పగా జయంతి వేడుకలు జరుపుకుంటున్న మహనీయుడు అంబేద్కర్ మాత్రమేనని, ప్రతి ఊరు ప్రతి వాడలో , పల్లె పట్టణం అనే తేడా లేకుండా గొప్పగా జయంతి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. 1950 జనవరి 26న రాజ్యాంగ ఆమోదం పొంది గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందని, ఎస్సీ ఎస్టీ బీసీలకు, మహిళలకు, కులాలకు మతాలకు అతీతంగా ఓటు హక్కు అంబేద్కర్ కల్పించారని తెలిపారు. అంబేద్కర్ దూర దృష్టితో అనేక సమస్యలను పరిష్కారం చూపుతూ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నామని అన్నారు. పార్లమెంటులో కూడా అంబేద్కర్ ను పాలక పక్షాలు అవమానించేలా వ్యాఖ్యలు చేయడం విచారకరమని అన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త , విద్యావేత్తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి అనేక అవమానాలు ఎదుర్కొన్నారని, సమాజంలో ఉన్న కుల వివక్ష, హెచ్చుతగ్గులు తొలగించాలనే ఆశయంతొ ఆయన పోరాడారని అన్నారు.అంబేద్కర్ చిన్నతనం నుంచి విద్య ప్రాముఖ్యతను గుర్తించి గొప్ప చదువులు చదివారని, విదేశాల్లో అంబేద్కర్ మేధస్సుకు చాలా గొప్ప పదవులు, అవకాశాలు వచ్చినప్పటికీ భారత దేశంలో ఉన్న వెనుకబాటుతనం, అంటరానితనం తొలగించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ తన జ్ఞానాన్ని దేశ అభివృద్ధి కోసం, బడుగు బలహీన వర్గాల జీవితంలో మార్పు తీసుకొని రావడానికి ఉపయోగించారని ఎమ్మెల్యే తెలిపారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే తాము నేడు పదవులు అనుభవిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. భారత దేశంలో నూతన రాష్ట్రాల ఏర్పాటుకు అనుకూలంగా రాజ్యాంగం రచించారని, అసెంబ్లీ తీర్మానం వ్యతిరేకంగా రాష్ట్ర ఏర్పాటు హక్కు కేంద్రం చేతిలో పెట్టారు కాబట్టి మన రాష్ట్రం వచ్చిందని అన్నారు. పెద్దపల్లిలోని బస్టాండ్ చౌరస్తా ను అంబేద్కర్ కూడలిగా నామకరణం చేయాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. దసరా నాటికి పెద్దపల్లి బస్సు డిపో పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అంతకుముందు సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, అధికారులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ స్వరూప, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్, జిల్లా అధికారులు, టి.ఎన్.జి.ఓ. జిల్లా అధ్యక్షుడు బొంకూరీ శంకర్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు, వివిధ దళిత సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బస్టాండ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత దేశానికి రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని, దేశ అభివృద్ధికి అంబేద్కర్ దిశా నిర్దేశం చేసారని తెలిపారు. ప్రపంచం గర్వించ దగ్గిన గొప్ప మేధావి అంబేద్కర్ అని, ఆయన చూపిన మార్గంలో నడిచి, దేశాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచి అనేక వివక్షలను, అవమానాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శకం చేశారని తెలిపారు. అంబేద్కర్ ఏ వర్గానికి చెందిన వారు కాదని, ప్రతి వర్గం లో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించారని , సమాజంలో ఉన్న అసమానతలు తగ్గించేందుకు ఆయన కృషి చేశారని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా, జిల్లా అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, అధికారులు, ఉద్యోగులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం..

## - తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిమాండ్



**భూపాలపల్లి, ఏప్రిల్ - 14:(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో ప్రపంచ జ్ఞాని,భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ గారి 134 వ జయంతి సంధర్భంగా జయశంకర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బాతాల రాజన్న భవన్ లోని చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్. అధ్యక్షతన ఈ సందర్భంగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య. మాట్లాడుతూ రాజ్యాంగం నేడు దేశంలో మతతత్వ పార్టీ అయిన బిజెపి పాలనలో కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని,రాజ్యాంగం ను మార్చే కుట్ర జరుగుతోందని,అలాగే రాజ్యాంగం రాసిన డా.బి.ఆర్ అంబెడ్కర్ గారిని నిండు లోకసభలో దేశ హోమ్ మంత్రి అమిత్ షా అవమానించారని వారుగుర్తుచేశారు,ఆర్.ఎస్.ఎస్.భజరంగ్ దళ్ తోకలిసి బిజెపి పార్టీ లౌకికవాద, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగాన్ని మార్చి పంచ వర్ణ వ్యవస్థను కలిగిన మనుధర్మ శాస్త్రన్ని భారత దేశానికి రాజ్యాంగంగా తెచ్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భారత దేశంలో ఉన్న మేధావులు, విద్యార్థులు, బుద్ధిజీవులు, ప్రజలారా ఆలోచన చేయండి, అందుకే బిజెపి పార్టీ విషయం లో చాలా జాగ్రతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి దుబాసి పార్వతి. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకుడు నామాల శ్రీనివాస్. యుగేందర్. ఆదివాసి సంఘీభావ వేదిక కో కన్వీనర్ బాపు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు బూడిద లావణ్య. మల్లేష్. రమేష్. మార్క వెంకటేశ్వర్లు. తుడుం దెబ్బ జిల్లా నాయకుడు దయ్యం పోచయ్య. పాల్గొన్నారు.

# దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలు అమూల్యమైనవి

## . ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**సుల్తానాబాద్, ఏప్రిల్ 14( ది క్రైమ్ న్యూస్ ):** సుల్తానాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమన్నారు. విద్య, హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఈతరం యువత అంబేద్కర్ ఆలోచనలు అనుసరించాలను పిలుపునిచ్చారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**జమ్మికుంట ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏఐఆర్ఎఫ్) జమ్మికుంట శాఖ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 134 వ జయంతి ఉత్సవమును బ్రాంచి సభ్యుల సమక్షమున రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డి రాజేశ్వర్,కార్యదర్శి ఆదేశాల మేరకు మొయినుద్దీన్ ల అనుమతి తో తాత్రా జమ్మికుంట శాఖ అధ్యక్షులు జి చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ జీవిత విశేషాలు,విద్య నేర్చుకున్న విధానం ఆయన అనుభవించిన కష్టాలు సాధించిన విజయాల గురించి వివరించారు. బ్రాంచి కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ మల్లేశం మాట్లాడుతూ అంబేద్కర్ ఉద్యమాలు, రాజ్యాంగ రచన, ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగం లోని కొన్ని విషయాల పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని మరియు కనీసం రాజ్యాంగ ప్రతిని ప్రతి ఒక్కసారి దగ్గర కలిగి ఉండాలని, ప్రతి భారతీయుడు లింగ వివక్ష లేకుండా విద్యను అభ్యసించాలని, విద్యతోనే అన్ని సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు టి వెంకటస్వామి, ఎండి మోయినుద్దీన్, ఎండి ఖాజా మొయినుద్దీన్, ఎండి ఖాదర్ ఖాన్, ఎస్ రాజయ్య, బి సాంబయ్య లతో పాటు పలువురు రిటైర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# దారుస్సలాం మసీదు నూతన కమిటీ నియామకం



**జమ్మికుంట ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని మోమిన్ పూరా దారుస్సలాం మసీదు నూతన కమిటీ అధ్యక్షులుగా ఎం.డి హాజీ పాషాకు కరీంనగర్ హీరా ఫౌండేషన్ అధ్యక్షులు ముఫ్తి గయాజుద్దీన్ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎం.డి సలీం, సెక్రటేరిగా ఎం.డి వాజిద్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు హాజీ పాషా మాట్లాడుతూ కమిటీ సభ్యులంతా కలిసికట్టుగా పని చేస్తు మసీదు అభివృద్ధి కొరకు కృషి చేస్తామని తెలిపారు.ఈ అవకాశాన్ని ఇచ్చిన ముఫ్తీ గయాజ్ సాహెబ్ (హీర ఫౌండేషన్), హుజూరాబాద్ నియోజకవర్గ మసీదు, ఈద్గ, ఖబరస్థాన్ కమిటీ అధ్యక్షులు ముజహిద్ హుస్సేన్ కు ఈ కార్యక్రమంలో వార్డు యువకులు, ఎంఎ ఫిరోజ్, ఉబెదుల్లా, సైఫీ, అలీబాబా, షాదాబ్, శానవాజ్, కలీం, కాలిద్, సమీర్, జమీర్, జియవుల్లా, ఇజాస్, తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా యాజమాన్యం సోమవారం భారత రాజ్యాంగ నిర్మాణ కర్త, భారత రత్న, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించింది. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతోత్స వాన్ని పురస్కరించుకుని, ఉదయం ఏరియా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల సహకారంతో, యాజమాన్యం స్తానిక షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య, విశిష్ట అతిథిగా రామగుండం రీజియన్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి హాజరై, అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన సుందరీకరణకై చేపట్టిన నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ప్రారంభించి, పంచశీల పతాకాన్ని ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహం మెడలో గజమాల, పూల మాలలు అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏరియా లైజన్ ఆఫీసర్, డీజీఎం పర్సనల్ ఎస్.అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభను జ్యోతి ప్రజ్వలనతో అంబేద్కర్ జన్మదిన కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించి, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం అనే సూత్రాలను భారతీయుల హృదయాలలో నాటిన మహనీయులన్నారు. అస్పృశ్యత వ్యవస్థను ఖండిస్తూ, బడుగు బలహీన వర్గాల రక్షణ, మహిళల హక్కులు, విద్య కొరకు చట్టాలను రూపొందించిన మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. కేవలం ఒక ఎస్సీ, ఎస్టీ కులాల వారి కొరకె కాదని, దేశంలోని అన్ని కులాలకు చెందిన బలహీన వర్గాల అభివృద్ధి కొరకే రాజ్యాంగం రూపొందించారని ఆయన గుర్తు చేశారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిబ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ జయంతి వేడుకల్లో ఓసిపి.3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏఐటియుసి నాయకుడు రవీందర్, సింగరేణి అధికారుల సంఘం ఏరియా ప్రతినిధి పాల నరేష్, వర్క్ షాప్ ఎజీఎం ఎర్రన్న, డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్సీ లైజనింగ్ అధికారి ఎస్.అనిల్ కుమార్ కార్పొరేటర్, ఐఎన్టియూసి ఏరియా ఉపాధ్యాక్షులు బి.శంకర్ నాయక్, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు బొక్కల శ్రీనివాస్, పేరుక మొగిలి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఓసీపీ.3 ప్రాజెక్ట్ కృషి భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరించి, జన్మదిన కేక్ కట్ చేసి నివాళు లు అర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మేనేజర్ భరత్ కుమార్ నాయకులు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే రామగుండం ఓసీపీ.1 ప్రాజెక్ట్ లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ప్రాజెక్ట్ అధికారి జె. రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు అలంకరించి, జన్మదిన కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ డి. రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, సంక్షేమ అధికారి సాయికృష్ణ, ఐఎన్టియూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, పిట్ కార్యదర్శి గునుగంటి వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- రామగుండం కమిషనరేట్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. భారత రత్న డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్రరావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ యువత పెడదారి పట్టేలా బిజెపి పరిపాలన సాగిస్తుంది

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ ఆద్వర్యంలో సోమవారం నాయకులు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్య అతిథిగా హాజరై చౌరస్తా వద్ద కాంగ్రెస్ జెండా ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ..... మహాత్మా గాంధీని విలన్ గా చూపెడుతూ, దేశ రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి డా.బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ దేశ యువత పెడదారి పట్టేలా బిజెపి పరిపరిపాలన సాగిస్తుందని ప్రపంచమంతా గాంధీజీని మహాత్ముడని కొలిస్తే బిజెపి దుర్మార్గుడిగా చిత్రీకరిస్తూ రాజ్యాంగాన్ని మారుస్తామని అవమాని స్తుందన్నారు. దీన్ని ఖండిస్తూ దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై బాపు జై భీం జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మహాత్ములను అవమానిస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. అనంతరం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండ రమేష్ గౌడ్, డిసిసి ఇన్చార్జి గోపు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంది లక్ష్మీనారాయణ రెడ్డి,మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కాల్వ స్వప్న-మల్లేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అట్ల అనిల్, మాజీ సర్పంచ్ చిందం కిష్టయ్య, నాయకులు రాజేందర్ రెడ్డి, బుడిగే కొండయ్య, రాములు యాదవ్, కొండలరావు, బుధారపు శ్రీనివాస్,పురంశెట్టి అనోహర్, సింగం శ్రీనివాస్ గౌడ్, ఐతం మహేష్, దాసం నాగేందర్, కంది అశోక్ రెడ్డి, కొమ్మ శ్రీనివాస్ యాదవ్, తోర్తి అరవింద్, ప్రశాంత్, మహేష్ యాదవ్, ముంజ శ్రీకాంత్ గౌడ్, బుర్ర కనకయ్య గౌడ్,కంది రవీందర్ రెడ్డి, పరంకుశం చందు, వెనేంక రవీందర్, సిరిసిల్ల బాలయ్య,






శ్రీనివాస్,కృష్ణ,రాజు, రాజేంద్రప్రసాద్, కన్నం భూమయ్య, జిల్లల్ల ఉదయ్, తాటిపల్లి జంపయ్య,బాబు, అరుణ్, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు...

# ముత్తారంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ముత్తారం.ఏప్రిల్.14.(ది క్రైమ్ న్యూస్):ముత్తారం మండలంలో అన్ని గ్రామాలలో రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పారుపల్లి గ్రామంలో నాయకులు విగ్రహానికి పూలమాలవేసి స్మరించుకున్నారు. ముత్తారం చౌరస్తాలో కేక్ కట్ చేసి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ లాంటి ఆదర్శవంతమైన జీవితాన్ని అలవాటు చేసుకోవాలి

- ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎన్. రామచంద్రరావు



**భూపాలపల్లి, ఏప్రిల్ 14, (ది క్రైమ్ న్యూస్):** దేశ వ్యవస్థలన్నీ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగానికి లోబడి పనిచేస్తాయని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎన్. రామచంద్రరావు అన్నారు. మహనీయులు అంబేద్కర్‌గారి జయంతినీ పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికర సంస్థ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంధ్బంగా జడ్జి మాట్లాడుతూ మహనీయులు అంబేద్కర్ యొక్క స్ఫూర్థిని ప్రతిఒొక్కరు అందిపుచ్చుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, కార్యదర్శి వి. శ్రావణ్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి జి. ప్రియాంక, స్పెషల్ పి. పి ఎన్. విష్ణువర్ధన్ రావు, మంగలపల్లి రాజ్ కుమార్, ఇందారపు శివ కుమార్, సంగెం రవీందర్, కనపర్తి కవిత, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్





**జమ్మికుంట ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రమేష్, ప్రజా ప్రతినిధులు పోడేటి రామస్వామి,మారపెల్లి బిక్షపతి, పొనగంటి మల్లయ్య, శీలం శ్రీనివాస్, దేషిని కోటి, సుంకరి రమేష్, గుడెపు సారంగపాణి, శ్రీరామ్ శ్యామ్, కొలకని రాజు, పొనగంటి సారంగం, పాత సత్యం,సాయిని రవి, శ్రీపతి నరేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న, బహుభాషా కోవిదుడు, అంబేద్కర్ అంటే ఒక్క్షనం అని, రాజ్యాంగ నిర్మాత, ఓటు హక్కు అనే గొప్ప అవకాశం కల్పించిన వ్యక్తి అని వారు అన్నారు. ఈ స్వేచ్ఛాయుత వాతావరణంలో మనం నివసిస్తున్నామంటే అంబేద్కర్ చేసిన కృషిని వారు కొనియాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికి, ఒక మతానికి మాత్రమే రాజ్యాంగం రచించలేదు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగంలో రచించిన ఆర్టికల్ ల ద్వారా ప్రతి ఒక్కరికి గొప్పగా ఉంటున్నాం. ప్రతి పౌరునికి రాజ్యాంగ హక్కులు ఉన్నాయని వారు అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కృషిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీల నాయకులు, మున్సిపల్ అధికారులు మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణీ, వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం,పొడేటి రాజేందర్ లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదానం

- బైక్ ర్యాలీ,30 మంది యువకుల రక్తదానం





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఉప్పల్, ఆద్వర్యంలో 30 మంది యువకులు రక్తదానం చేశారు. సోమవారం యువకులు భారీ సంఖ్యలో హాజరై డీజే పాటలతో గ్రామంలో జై భీమ్ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ బాలికల ప్రభుత్వ పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి, రిటైర్డ్ డీఎస్పీ పుల్ల సంజీవరావు ,రిటైర్డ్ ఓఎస్డీ పుల్ల నతానియల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి మాట్లాడుతూ.. మహనీయుడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు.అనంతరం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 30 మంది యువకులు రక్తదానం చేశారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు రిటైర్డ్ ఎస్పీ పుల్ల సంజీవరావు, మారేపల్లి మహేష్, బాలసాని రమేష్, పుల్ల అద్భుతరావు, పుల్ల విజేందర్, గుండపు చరణ్, పుల్ల నతానియల్, పూసల గణేష్, తాళ్ల పెల్లి శ్రీధర్, నాగరాజు, బిక్షపతి, సత్యపాల్, హేమంత్, ప్రసాద్, శ్రీనివాస్ శ్రీకాంత్, రోహిత్, నాగరాజ్ గణేష్, శ్రీధర్, రాజేష్, హరీష్ రాజ్కుమార్, యూత్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించింది కాంగ్రెస్ కాదా?

**- బిజెపి మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేష్**



**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నికేష్ మాట్లాడుతూ....డాక్టర్ అంబేద్కర్ చేసిన త్యాగాలను తక్కువచేసే విధంగా వ్యవహరిస్తూ అంబేద్కర్ ను అవమానించింది కాంగ్రెస్ కాదా అంటూ ప్రశ్నించారు. రాజ్యాంగ పరిరక్షణ యాత్ర పేరుతో గ్రామాల్లో డీజే పాటలతో నృత్యాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం కాంగ్రెస్ నాయకులే చేస్తున్నారని మండిపడుతూ అంబేద్కర్ త్యాగాల పట్ల మీ చిత్తశుద్ధి ఇదేనా అంటూ కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. అంబేద్కర్ భావజాలాన్ని కాపాడేది బీజేపీయేనని పేర్కొంటూ అంబేద్కర్ కు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది, అంబేద్కర్ జయంతికి సెలవు దినంగా ప్రకటించింది బిజెపి అన్న విషయం గుర్తుంచుకోవాలని సూచిస్తూ ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక న్యాయ పరిరక్షణకు బిజెపి కృషి చేస్తోందని అసలైన రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలు బీజేపీ వైపే నిలవాలని నికేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ విలాసాగరం రామచంద్రం, గంట గౌతమ్, పేరం రాజు, తూముల రమణ, జాలి శ్రీనివాస్ రెడ్డి, బుర్ర సత్తయ్య, కొలుపుల వేణు,గూడూరి జగన్, వినయ్,విలాసాగరం రాము, దొగ్గల జగన్, సంతోష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):** అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టర్. బి ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సామాజిక కార్యకర్త కల్లెపు పరుశురాం మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ 14న దేశ వ్యాప్తంగా అంబేద్కర్ జయంతినీ పండుగలా నిర్వహిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం రచించే సందర్భంలో అంబేద్కర్ ఎన్నో అవరోధాల ను ఎదుర్కొని గొప్పనైన రాజ్యాంగాన్ని దేశానికి అందించారని పేర్కొన్నారు. కులతత్వం, మత్తతత్వం, అంటరానితనం లేకుండా భారత్ ను వసుధైక కుటుంబంగా చూడాలనన్న అంబేద్కర్ కలలు సాకారం చేసే దశగా నేటి యువత కార్యాచరణ చేసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి ఏపీజీపి స్వర్ణ జయంతి ఉత్సవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ను ప్రజా అవసరాలకు కాకుండా తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా పార్టీలు మార్పులు చేస్తూ సమాజాన్నివిచ్ఛిన్నంచేశాయన్నారు. ఇప్పుడిప్పుడే ఆ తప్పులను సరిచేస్తూ నేటి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించిందని, ఆ దిశలోనే సవరణలు చేపడుతూ, దేశాన్ని ప్రపంచంలో ముందు వరుసలో నిలిపే ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగం రచన సమయంలో రాజ్యంగా కమిటీ ఎదుర్కొన్న సవాళ్లపైన చర్చ జరుగాలని ,వాటిని నేటి తరం ముందు ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బి జి పి బాద్యులు నాగమల్ల సురేష్, సురభి శ్రీధర్, చిరురాలా రామ్ మోహన్, రాపర్తి శ్రీనివాస్, దిడిగే సంతోష్, బొడ్ల శ్రీరాములు, గడప శ్యామ్, సాయి కృష్ణ రెడ్డి, వొళ్లాలా చంద్రశేకర్, ప్రవీణ్, కొత్తకొండ ఓదెలు, జనార్దన్, సత్యనారాయణ, రాజేందర్, చింతల సంపత్, విష్ణు వర్ధన్, శివ ప్రసాద్, పొద్దుటూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన బిజెపి





**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** కాలనీలో కాషాయవాదులు సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్, బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్థానిక బిఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి పట్టణ నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి, కేక్ కట్ చేసి నివాళులర్పించారు. అనంతరం కాలనీలోని 5 డివిజన్ల లో నిరుపేద కుటుంబాలకు బియ్యం, కిరాణా సామాగ్రి, కూరగాయలు పంపిణీ చేశారు. బిజెపి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు, కార్యక్రమ కన్వీనర్ మారేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దళితమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశిపేట శివాజీ, బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు, ఆకుల శశికుమార్, దాసరి శ్రీనివాస్, పోట్ల వెంకటి, ఆకుల కుమార్, ఎస్.కె.పాషా, జంజర్ల శ్రీనివాస్, లింగం నాయక్, గంధం శంకర్, ఐలవేని అనిల్ కుమార్, అంకం కుమార్, చొప్పరి లక్ష్మీనారాయణ, శ్యామ్, ఓదెలు, ప్రణీత్, పూర్ణ పాల్గొన్నారు. అలాగే మహాకవి పోతన కాలనీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం జరిగిన వేడుకల్లో సింగరేణి రామగుండం రెండవ ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, ఏరియా డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు సిహెచ్. దుర్గాప్రసాద్, బొంకూరు మోహన్, అడాకాపురం చంద్రమౌళి, బొక్కల శ్రీనివాస్, బొచ్చు శంకర్, నరసింహారావు, శ్రీనివాస్, ప్రసాద్, భరత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**• హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే రసమయి**





**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో నిర్వహించిన వేడుకలకు స్థానిక తాజా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ముఖ్య అతిథులుగా హాజరై తమ పార్టీ నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే కవ్వంపల్లి కోసి అందరికీ అంబేద్కర్ జయంతి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.....రాబోయే ముందు తరాలు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రాథమిక హక్కులను కాలరాసే విధంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయాలనే ఉద్దేశంతో కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక పాలనను కొనసాగిస్తుందని రాష్ట్రంలో బిజెపి గెలిచి ఉంటే మనువాద సంస్కృతిని ప్రవేశపెట్టేవారని కనుక బిజెపి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండి భావితరాలకు అంబేద్కర్ ను ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ప్రభుత్వ అదికారులు అధికారులు సైతం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఇస్కుల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కోండ్ర సురేష్, కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్, మడుపు ప్రేమ్ కుమార్, వరాల చారి,బండి మల్లేశం, ముక్కెర సతీష్ కుమార్, ఎన్. రవి, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కోండ్ర సంపత్, ఆరెల్లి సుమన్ , సాయి చరణ్, అర్జున్,స రాజు, అశోక్, బిఆర్ఎస్ నాయకులు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్,కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పిట్టల మదు, ఎరుకల శ్రీనివాస్ గౌడ్,నెల్లి మురళి, మహిపాల్ రెడ్డి,ఏల శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం...

**• రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కృషి... • పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..**





**సుల్తానాబాద్, ఏప్రిల్ 14( ది క్రైమ్ న్యూస్ ):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీ.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని, పెద్దకాల్వల, శాంతినగర్, ఉదయ్ నగర్, అంబేద్కర్ విగ్రహాలకు వివిధ సంఘాల నాయకులతో, ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. భారత పౌరుల రక్షణ కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ ముందుంటుందని అన్నారు. ఇందులో భాగంగా రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణకు పాదయాత్రలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్లు అమలుకు జీఓ జారీ చేసిన రాష్ట్రం దేశంలోనే తెలంగాణ మొదటిదని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం ఉన్న కూడలినీ , సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఉన్న కూడలినీ మరింతగా అభివృద్ధి చేసి వాటికి అంబేద్కర్ కూడలిగా నామకరణం చేస్తామని హామీ ఇచ్చారు. కులాంతర వివాహాలు చేసుకున్న 9 మంది జంటలకు రూ. 22.5 లక్షల విలువైన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మినూపాల ప్రకాష్ రావు , వివిధ సంఘాలకు చెందిన నాయకులు, అధికారులు, మాజీ కౌన్సిలర్లు , ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ వాదులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా రుణాలు కేటాయించాలి

**• అంబేద్కర్ ఆశయాల ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి • తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా రుణాలను కేటాయించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలిసారిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 34వ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బందెల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. అయితే ఆర్థికంగా వెనుకబడిన దళిత గిరిజన జర్నలిస్టులకు ఉపాధి కల్పించేందుకు ఆర్థిక సహాయం అందించే విధంగా రాజీవ్ యువ వికాస్ పథకంలో ప్రత్యేకంగా పథకాలను కేటాయించి రుణాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత, గిరిజన జర్నలిస్టులు రాజకీయాలు ఇతర సమస్యలపై వార్తలు రాస్తున్నప్పటికీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దళిత గిరిజనులకు అందించే విధంగా వార్తలు రాయాలని, దళితులు గిరిజనుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. అప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు ముందుకు సాగుతాయని అన్నారు. ప్రతి ఒక్క దళిత గిరిజన జర్నలిస్టు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు తమ వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితులు గిరిజనులు వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం వారి చైతన్యం కోసం మూకు నాయక్ పత్రిక స్థాపించి ఆయన ఆలోచనలను ప్రజలలోకి తీసుకువెళ్లి చైతన్యం చేశారని, అదేవిధంగా దళిత గిరిజన జర్నలిస్టులు కూడా ఏ పత్రికలు ఛానల్లో పని చేసినప్పటికీ దళిత గిరిజనుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చేరేసే విధంగా వార్తలు రాసి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జిలకర రమేష్, జిల్లా నాయకులు సీనియర్ జర్నలిస్టు బందెల శ్రీనివాస్, రాగ మల్ల సురేష్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి, తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాతంగి లక్ష్మణ్, గౌరవాధ్యక్షులు కనకం రాములు, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మామిడి విద్యాసాగర్, కన్నం నర్సయ్య, మాతంగి శంకర్, గూడ కమలాకర్, వడ్లూరి శంకర్,అలువాల సంపత్, కన్నం అంజయ్య, లక్ష్మణ్, సంగుపట్ల మల్లేష్, నగునూరి బాబన్న,అల్వాల కుమార్,తాటి పెల్లి సంపత్, లింగం కుమార్, కవ్వంపల్లి రవి, బోర్ర వంశి, దొంత కనకయ్య, తిరుపతి, రొడ్డ మహేష్, అసంపల్లి అశోక్,ఎల్క ప్రేమ్ చంద్, దాసరి రాజశేఖర్, దొంత తరుణ్ ,ప్రసాద్, ఓరుగంటి మల్లయ్య, బట్టు తిరుపతి శ్రీనివాస్ తాటిపల్లి రాజు కనకం నరేష్ ఎలగందుల విష్ణు, రేపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**ముత్తారం.ఏప్రిల్.14.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో సోమవారం ప్రధాన రహదారి కూడలిలో నిర్మించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నూతన విగ్రహాన్ని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించి, పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే నూతన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు.భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.మంథని పట్టణం పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించామని అన్నారు.ఎక్లాస్పూర్ నుంచి ఖమ్మంపల్లి రహదారి పునరుద్ధరణ పనులను 11 కోట్ల 90 లక్షలతో, ఖమ్మంపల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 30 కోట్లతో,మంథని పట్టణంలోని గంగాపురి వద్ద నుంచి ఓడేడు వరకు 19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 60 కోట్లతో చేపట్టడం జరిగిందని అన్నారు.రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. బగుళ్లగుట్టలో దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, వారికి సౌకర్యంగా ఉండే విధంగా 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు, విద్యుత్ లైన్ పనులు పూర్తి చేసుకున్నామని మంత్రి తెలిపారు. మచ్చుపేట లోని ఐకెపి సెంటర్‌ను ప్రారంభించారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఆవిర్భవించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అట్టడుగు వర్గాలలో జన్మించి ప్రపంచ మేధావిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎదిగారని,స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశానికి రాజ్యాంగం రచించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మన రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి కాపాడాలని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని తమ పార్టీ, ప్రభుత్వం విధానంగా పని చేస్తుందని అన్నారు. సమగ్ర వర్గాల అభివృద్ధి ధ్యేయంగా,అందర్నీ కలిపి ముందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు.ఉమ్మడి రాష్ట్ర పాలనలో మొట్ట మొదటిసారిగా రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టామని అన్నారు. దళిత వర్గాలకే కాకుండా బడుగు బలహీన వర్గాలకు





పేదలకు సమన్యాయం జరగాలని ఆలోచించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,ఆయన స్ఫూర్తి ప్రజలలోకి తీసుకుని వెళ్లే విధంగా మన నాయకుడు పోరాటం చేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, సీనియర్ నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1లో ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం



**ముత్తారం.ఏప్రిల్.14.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మోత్కూరి భూమయ్య-దేవేంద్రల కుమారుడైన సురేష్ పదవ తరగతి వరకు అడవిశ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకొని,బాసర ఐఐటీలో బీటెక్ పూర్తి చేశారు. అనంతరం గ్రూప్స్‌కు సన్నద్ధమయ్యాడు. ఇటీవలే వెలువడిన గ్రూప్ 1 లో ఉద్యోగానికి అర్హత సాధించిన సురేష్ ను తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శాలువాతో సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలి

## ◆ పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పెదపల్లి నియోజకవర్గం ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ గారి విగ్రహానికి, పెద్దపల్లి పట్టణ బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులందరితో కలిసి విగ్రహానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ ప్రపంచ ప్రఖ్యాత మేధావని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అరుదైన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 జయంతి ఉత్సవాలను ఈరోజు పెద్దపల్లి నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ శ్రేణులు, ప్రజలందరూ ఘనంగా జరుపుకోవడం జరుగుతా ఉందన్నారు. భారతదేశమే గర్వించదగ్గ మహనీయుడు, మాననీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచన ఫలితంగానే ఈ రాజ్యాంగం ఏర్పడి, ప్రజలందరూ సమానత్వం, సౌభాతృత్వంతో కలిసి జీవిస్తున్నారన్నారు. అంత గొప్ప మహనీయుని ఆశయాలను మనం తప్పకుండా కొనసాగించుకోవాలనీ, ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజంలో ప్రతి వ్యక్తి కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అటువంటి మహనీయుని జయంతి ఉత్సవాలను మన దేశంలోనే గాక ప్రపంచంలో కూడా ప్రజాస్వామ్యవాదులందరూ ఎంతో ఘనంగా జరుపు కుంటున్నారన్నారు. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ప్రజలందరికీ, అంబేద్కర్ వాదులందరికి, నాయకులు అందరికీ, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా దాసరి మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు లైశెట్టి



బిక్షపతి, పూదరి చంద్రశేఖర్, కనుకుర్తి కార్తీక్ నాయకులు మోబిన్, పెంచాల శ్రీధర్, వెన్న రవీందర్, వడ్డేపల్లి తిరుపతి, కొంతం సురేష్, పల్లె మధు, డాక్టర్ అజీజ్, చొప్పరి అన్వేష్, వైద శ్రీనివాస్, మహబూబ్, బొడ్డుపల్లి రామ్మూర్తి, అతిక్, ముబషీర్, రవూఫ్, మునీర్, వరాల సంపత్, కమటం శ్రీధర్, జావీద్, బొంకూరి మధు, ప్రేమ్, చొప్పరి అన్వేష్, ఆదిల్, సాగర్, కుక్క మనోజ్, ముత్యం లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు








**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం టి పి యు ఎస్ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిపియూఎస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుత అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించారని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అట్టడుగు వర్గాల కోసం పోరాటం, సామాజిక న్యాయం కోసం వాదించడం, అనచివేతతకు వ్యతిరేకంగా పోరాటం ద్వారా ఆయన ఒక సామాజిక సంస్కర్తగా పేరు పొందారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, తొలి న్యాయశాఖ మంత్రిగా, ఈయనకు భారత ప్రభుత్వం మరణానంతరం 1990 లో భారతరత్న పురస్కారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల గౌరవ అధ్యక్షులు తెమడ హరిబాబు, తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు అరుణ్ కుమార్, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, పెద్దవంగర మండల ప్రధాన కార్యదర్శి కోడూరు మధుసూదన్ రెడ్డి, నర్సింహులపేట మండలం అధ్యక్షులు మహాదేవుని వీరేశం, జిల్లా టెక్నికల్ వింగ్ కన్వీనర్ చెన్నోజు కళ్యాణ్, బాల లింగం,సందీప్ మొదలగు వారు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ రతరత్నా డా.బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతీ సంధర్భము గా తహశీల్ధారు కార్యలయ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటమునకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమములో జూనియర్ అసిస్టెంట్ లు అనీల్, సాయి, నర్మద, రికార్డ్ అసిస్టెంట్ లు సందీప్, రమేష్, సుధాకర్, ఆఫీస్ సబార్డీనేట్ లు దూగుంట్ల శ్రీనీవాసరావు, యాకయ్య, జానీ, రవీ వీ.ఆర్.ఏ.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం లో తొర్రూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఎంపీడీవో వై. పూర్ణచందర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది వినయ్ కుమార్. ప్రమీల. కిషన్. విష్ణు. కోటి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలి

**- ధర్మారం తహసిల్దార్ ఎం.డి వకీల్ - ధర్మారంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు**






**ధర్మారం,ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలని తహసిల్దార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో వివిధ గ్రామాలలో నెలకొల్పిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జై భీమ్ జై అంబేద్కర్ నినాదాలతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ధర్మారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి తహసిల్దార్ ఎండి వకీల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల గజమాలవేసి అంబేద్కర్ జయంతి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వకిల్ మాట్లాడుతూ బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయ కోవిదులు భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలని కోరారు.అంబేద్కర్ ఏ ఒక్క కులానికి, మతానికి చెందిన వారు కాదని, అంబేద్కర్ అంటే అందరివాడు అని కొనియాడారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అంబేద్కర్ విగ్రహాల వద్ద పార్టీ జెండాలు కట్టకుండా చూడాలని విన్నవించారు. జై భీం,జై అంబేద్కర్ నినాదాలతో తాసిల్దార్ ఎండి వకీల్ హోరెత్తించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పండుగ వాతావరణంలో జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీఓ రమేష్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరలక్ష్మి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు కాడే సూర్యనారాయణ, దేవి జనార్ధన్, కాంపెల్లి. రాజేశం, బొల్లి స్వామి, దేవి రాజలింగు, రాజేశం గౌడ్, రామారావు, దేవి లావణ్య, చెనెల్లి. సాయిలు, కొండయ్య, ఏదుల్ల. అంజయ్య, సుంచు మల్లేశం, అధ్యక్షులు దేవి కిషోర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 14:-** మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా సోమవారం నిర్వహించారు.మంథని మండలంలోని పలు గ్రామాల నుంచి మాల మహానాడు సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంథని పట్టణంలోని మాల మాహనాడు భవనం నుంచి ర్యాలీగా బయలుదేరి మంథని పురవీధుల నుండి నృత్యాలు చేసుకుంటూ జై భీమ్,జై మాల అనే నినానాలతో మంథని పట్టణంమార్మోగింది.అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ పూలమాలలు వేసినివాళులర్పించారు. సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి పౌరుడు అనంతరం మాల మహానాడు సంఘం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాలకు న్యాయం చేశాడని కొనియాడారు. మహిళలు, మాల సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం నాయకులు నూకల బాణయ్య, నూకల శంకర్, జంజర్లరాజు, ఆర్లబాపు, రాదండి శంకర్, అప్పల పోచమల్లు, జంజర్ల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, ఆర్లనాగరాజు, ఎరుకల ప్రవీణ్, కారంగుల తిరుపతి, బడికల నరసయ్య, ఎరుకల వెంకటి, ఎరుకల మధు,మాలమహానాడు సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేయడం ఆనందకరం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 14:-** దివంగనేత, భారత స్వతంత్ర ఉద్యమ కారుడు, మాజీ ఎమ్మెల్యే గడిపెల్లి రాములు విగ్రహ ప్రతిష్టాపనకు తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ, వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భూమి పూజా చేయడం చాలా ఆనందంగా ఉందని గడిపెల్లి రాములు తనయుడు, రిటైర్డ్ ఏసిపి గడిపల్లి రవీందర్ సోమవారం ఒక ప్రకటనలు తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. మా తండ్రి గడిపెల్లి రాములు సేవలు గుర్తించుకొని విగ్రహ ప్రతిష్టాపన చేయడం గొప్ప విషయమని, సమాజం కోసం, ఆయన ఎంతగానో పరితపించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మూడు సార్లుగా శాసనసభ్యులుగా సేవలందించారని తెలిపారు. మాజీ ప్రధాని పివి నరసింహారావుకు దగ్గర మిత్రుడుగా ఉంటూ ప్రజల మనిషిగా మా తండ్రి గడిపెల్లి రాములు సేవలందించారని ఆయన సేవలను గుర్తించినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

# చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవ సభ

## సూర్యాపేట సన్నాహక సభలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



సూర్యాపేట : చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. రజతోత్సవ సన్నాహక సభను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు జగదీశ్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న సభకు తరలివెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నాయని అన్నారు. కేసీఆర్ స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే వైఫల్యం చెందిందని జగదీశ్ రెడ్డి అన్నారు. నెరవేర్చలేని హామీలతో కాంగ్రెస్ అభాసుపాలైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీపై అన్ని రంగాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదు.. రైతు బీమా లేదు.. రుణమాఫీ పూర్తి కాలేదని.. ఆసరా ఫించన్లు పెంచలేదని.. ఉన్న పింఛన్లు సమయానికి ఇస్తలేరని విమర్శించారు. ఎన్నికల ముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేసే దుస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు మోసపోయి ప్రజలు గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల ప్రజల నోట నేడు కేసీఆర్ మాటలే వినిపిస్తున్నాయని జగదీశ్ రెడ్డి తెలిపారు. నీళ్లు లేక ఎండిన పంటలు.. చేతికొచ్చిన ఎంతో కొంత పంటకు మద్దతు ధర లేక అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, రైతాంగం ఇలా అన్ని రంగాలలో ఎవరి నోట విన్న నేడు కేసీఆర్ మాటే వినిపిస్తుందని అన్నారు. గత పదేండ్లు బీఆర్ఎస్ హయాంలో.. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రశాంత వాతావరణాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటు-న్నారని తెలిపారు. ఉద్యమ సమయంలోనే అందరి కష్టాలు తెలుసుకొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల అభివృద్ధితో మన రాష్ట్రాన్ని యావత్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు. అటు-వంటి గొప్ప నాయకత్వాన్ని కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి దూరం చేసుకున్నామని అన్ని రంగాల ప్రజలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో ఇంకా మూడున్నర ఏండ్లు ఎలా బతకాలో అని అన్ని రంగాల ప్రజలు ప్రశ్నార్థకంగా ఉన్నారని జగదీశ్ రెడ్డి అన్నారు. ఎప్పటి-కై-నా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అంతా నమ్ముతున్నారని తెలిపారు. అందుకే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాటల కోసం ప్రజలంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ఎస్సీ వర్గాకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

హైదరాబాద్ : అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసినట్లు- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసిన మంత్రివర్గం.. తొలికాపీని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు.ఎస్సీ వర్గీకరణ కోసం తొలి నుంచి ప్రయత్నం వేగవంతం చేశామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. 15 శాతం రిజర్వేషన్లలో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తామని.. ఇవాల్టి నుంచి భారీ స్థాయిలో నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. వర్గీకరణ గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేద.. తమ ప్రభుత్వం వచ్చాకే వర్గీకరణ పూర్తైందని అన్నారు. సోషల్ జస్టిస్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నదనే దానికి నిదర్శనం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో కేబినెట్ కమిటీ-వేసి ముందుకు వెళ్లినట్లు మంత్రి దామోదర తెలిపారు. ఏకసభ్య కమిషన్ నియమించి నిస్పాక్షింగా రిపోర్టు ఇచ్చినట్లు చెప్పారు. 90 రోజుల్లో షమీమ్ అక్తర్ కమిటీ- రిపోర్టు ఇచ్చిందని అన్నారు. వర్గీకరణ అంశంలో కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి దామోదర తెలిపారు.

# బూభారతిపై అవగాహన పెంచుకోండి

### చట్టం అమలు బాధ్యతకలెక్టర్లదే
### కలెక్టర్లతో సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టం

హైదరాబాద్ : భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోండి.. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు.. జిల్లాలోని ప్రతీ మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందే.. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలి.. ప్రతీ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి..ప్రతీ నియోజకవర్గానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలి.. జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతే తుది లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని సూచించారు. తాగునీటి సరఫరా విషయంలో జిల్లాల్లో వేసవి యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలి.. నీటి లభ్యత ఆధారంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించండి.. ఎక్కడా తాగు నీటి సమస్య రాకూడదు.. ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండని అధికారులను ఆదేశించారు.

# సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు

న్యూఢిల్లీ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలుచేశారు. ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ-, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు- మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది. ఈ విషయం తెలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలకు దిగారు. వీరి ఆందోళన తీవ్ర తరం చేయడంతో.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సైతం వారికి మద్దతు ప్రకటించాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులతో పాటు- ప్రతిపక్షాలు ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లు- నరకవద్దంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇంకోవైపు ఈ భూములపై రేవంత్ రెడ్డి సర్కార్ ఓ లేఖ విడుదల చేసింది. 2003లో ఈ భూములను నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం ఐఎంజీ సంస్థకు విక్రయించిందని తెలిపింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసిందని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఈ భూములు ప్రభుత్వానికి కేటాయించడంతో.. అందుకు ప్రతిగా ప్రభుత్వం మరో చోట వందలాది ఎకరాలను సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిందని ఆ లేఖలో ప్రభుత్వం సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.

# పార్క్ హయత్‌లో అగ్నిప్రమాదం

### క్రికెటర్లకు తప్పిన ముప్ప

హైదరాబాద్ : వేసవి కాలంలో పలు అగ్నిప్రమాదాలు చోటు- చేసుకున్న విషయం తెలిసిందే. వరుస అగ్నిప్రమాదాలతో నగరం ఉలిక్కిపడుతోంది. ఇప్పుడు తాజాగా ఓ ప్రముఖ హోటల్‌లో మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో హోటల్ సిబ్బంది వెంటనే అప్రమత్తమైంది. అయితే ఇదే హోటల్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ కూడా బస చేయడంతో ఒకింత ఆందోళన నెలకొంది. నగరంలోని బంజారాహిల్స్ పార్క్‌హయత్‌లో సోమవారం ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. పార్క్‌హయత్‌లోని మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు అలముకున్నాయి. వెంటనే అప్రమత్తమైన హోటల్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది త్వరితగతిన మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అయితే ప్రమాదం ఎలా జరిగింది... మంటలు ఏ విధంగా అంటు-కున్నాయి అనే వివరాలు మాత్రం తెలియాల్సి ఉంది. అయితే పార్క్‌హయత్ హోటల్‌లోనే హైదరాబాద్ సన్‌రైజర్ టీ-ం బస చేస్తోంది. ఈ హోటల్‌లోనే ప్రమాదం జరగడంతో అభిమానులు ఒకింత భయాందోళనకు గురయ్యారు. కానీ సన్‌రైజర్ టీంకు ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ప్లేయర్లు అంతా సేఫ్‌గా ఉన్నారని హోటల్ సిబ్బంది తెలపడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రేమించి పెళ్లి చేసుకున్నా...చిత్రహింసలే

### గర్భిణి గొంతు నులిమి హత్యచేసిన భర్త

విశాఖపట్టణం : విశాఖనగరంలోని మధురవాడలో దారుణం చోటు చేసుకుంది. నిడు గర్భణజ భరత్ చేతిలో హత్యకు గురయ్యింది. స్థానిక ఆర్టీసీ కాలనీలో నిండు గర్భిణి హత్యకు గురయ్యారు. పీఎంపాలెం పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ కాలనీలోని ఓ ఆపార్ట్‌మెంట్‌లో జ్ఞానేశ్వర్, అతడి భార్య అనూష (27) నివసిస్తున్నారు. మూడేళ్ల క్రితం ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె 8 నెలల గర్భిణి. ఏదో విషయంలో సోమవారం ఉదయం వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో జ్ఞానేశ్వర్.. ఆమె గొంతు గట్టిగా నొక్కేశాడు. దీంతో ఆమె ఊపిరి అందక అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వెంటనే స్థానికుల సాయంతో ముందుగా ప్రైవేటు ఆస్పత్రికి, అక్కడి నుంచి కేజీహెచ్‌కు అతడే తీసుకెళ్లాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మనస్పర్థలు కారణంగా భార్య అనూషకు భర్త జ్ఞానేశ్వర్ మధ్య గొడవ తలెత్తింది. రెండు ఏళ్ల క్రితం వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. అంతలో ఈ ఘటన చోటు చేసుకుంది. కాగా.. ఈ అంశంపై తాజాగా ఆమె స్నేహితులు కీలక విషయాలు వెల్లడించారు. రెండేళ్ల క్రితం సింహాచలంలో లవ్ మ్యారేజ్ చేసుకున్నారని చెప్పారు. మృతురాలు అనూష తండ్రి చనిపోయారు, తల్లికి ఆరోగ్యం బాగోలేక మూడేళ్లగా కోమాలో ఉందన్నారు. జ్ఞానేశ్వర్ అతని కుటుంబ సభ్యులకు తెలియకుండా పెళ్లి చేసుకున్నాడు.. భార్యను బయటకు ఎక్కడికి తీసుకువెళ్లినా సరదాగా మెలిగేవాడు కాదు. జంటగా ఫొటోలు దిగుదామన్నా వద్దనేవాడు. గతంలో కూడా పలుమార్లు చంపడానికి ప్రయత్నించాడు.. ఫలుదాలో ఓసారి టాబ్లెట్స్ కలిపి చంపాలి అనుకున్నాడు.. మాకు సమాచారం వచ్చి వెళ్లే చూసే సరికి బెడ్ మీద విగత జీవిగా పడి ఉంది.. ఈ రోజు డెలివరీ ఉందని నిన్న ఫ్రెండ్స్ అందరికీ వీడియో కాల్ చేసింది.. రాత్రికి రాత్రి చున్నీతో గొంతు బిగించి చంపేశాడు. భర్త జ్ఞానేశ్వర్ ముఖంపై గోర్లతో రెక్కేసిన ఆనవాలు ఉన్నాయి.. అని బాధితురాలి స్నేహితులు వెల్లడించారు.

# ప్రజావాణి సమస్యలు సత్వర పరిష్కారం

### అధికారులకు సూచించిన సిఎం రేవంత్

హైదరాబాద్ : ప్రజావాణి పై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 117 సార్లు ప్రజావాణి నిర్వహించామని అధికారులు తెలిపారు. ప్రజావాణిలో 54,619 అర్జీలు ప్రజలు నమోదు చేసుకున్నారు. వీటిలో 68.4శాతం (37384) అర్జీలు పరిష్కారమయ్యాయి. ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు మరింత పారదర్శకమైన విధానాలు అమలు చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్ ను తనకు అందించాలని సీఎం కోరారు. లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు- చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీల వివరాలతో పాటు-.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల సమాచారాన్ని ఆన్ లైన్ లో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# మా కుటుంబం కోరుకుంటే రాజకీయ అరంగ్రేట్రం

### మనసులో మాట బయటపెట్టిన రాబర్ట్ వాద్రా

న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా రాజకీయ ప్రవేశం తర్వాత ఇప్పుడు ఆమె భర్త రాబర్ట్ వాద్రా రాజకీయ అరంగేట్రానికి సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కోరితే రాజకీయాల్లోకి రావడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. రాజకీయాల్లో ఉండాలని పార్టీ భావిస్తే కుటుంబ ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి అడుగుపెడతానని చెప్పారు. గాంధీ కుటుంబంలో తాను సభ్యుడిని కావడం వల్లే ప్రతిసారి తనను రాజకీయాల్లోకి లాగుతున్నారని వాద్రా ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా తన పేరు ఆ పార్టీలకు గుర్తు వస్తుందన్నారు. తన భార్య ప్రియాంక గాంధీ, బావ రాహుల్ గాంధీ వల్ల రాజకీయాలపై తనకు అవగాహన పెరిగిందన్నారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున సంస్థాగత మార్పులకు సిద్ధమవుతోంది. అహ్మదాబాద్‌లో ఇటీ-వల ముగిసిన సీడబ్ల్యూసీ సమావేశం, ఏఐసీసీ ప్లీనరీలో ఈ మేరకు చాలా స్పష్టమైన సందేశాలు ఇచ్చింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కీలక మార్పులకు కసరత్తు చేస్తోంది. పార్టీ కోసం పనిచేసే వాళ్లు ఉండొచ్చు, ఇష్టం లేని వాళ్లు రి-టైర్ కావచ్చు..అంటూ మల్లికార్జున్ ఖర్గే అహ్మదాబాద్ ప్లీనరీలో స్పష్టమైన హెచ్చరికలు సైతం చేశారు. పార్టీ సంస్థాగత మార్పుల్లో భాగంగా కాంగ్రెస్ వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా (సాశీశ ఏశర) ఎలాంటి కీలక పాత్ర అప్పగించనున్నారనే దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. దీనిపై పార్టీ త్వరలోనే కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు- తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ అంతర్గత చర్చల్లో దీనిపై ప్రధానంగా చర్చ జరుగుతోందని, పార్టీ ఉపాధ్యక్ష పదవికి ప్రియాంకను ప్రమోట్ చేసే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# దేశం కోసం పోరాడిన వారిని విస్మరించిన కాంగ్రెస్

### శంకర్ నారాయణ్‌ను పట్టించుకోని ఆనాటి ప్రభుత్వం
### సినిమా గురించి స్పందించిన అజయ్ దేవగణ్

చండీఘడ్ : దేశం కోసం పోరాడిన ఎందరినో కాంగ్రెస్ పట్టించుకోలేదని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించారు. కేరళకు చెందిన న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు చెట్టూర్ శంకరన్ నాయర్‌ను ఉద్దేశించి ఆయన స్పందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ధైర్యవంతుడైన జాతీయవాది అయిన శంకరన్ నాయర్‌ను పక్కనపెట్టింది. హరియాణా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లోని ప్రతి బిడ్డ శంకరన్ నాయర్ గురించి తెలుసుకోవాలని మోదీ అన్నారు. హస్తం పార్టీ వారసత్వ రాజకీయాల్లోనే నిమగ్నమైపోయిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ కొందరు గొప్ప వ్యక్తులను నిర్లక్ష్యం చేసిందని వారిలో శంకర్ నాయర్ కూడా ఒకరని భాజపా నాయకుడు రాజీవ్ చంద్రశేఖర్ పోస్ట్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా స్పందన వచ్చింది. 1919 జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత వైస్రాయ్ కార్యనిర్వాహక మండలికి నాయర్ రాజీనామా చేశారు. ఇదే అంశంపై ఇదివరకు సినీ నటుడు అక్షయ్ కుమార్ స్పందించారు. రాజకీయ నాయకులు 'కేసరి 2' ని ఉద్దేశించి చేసే కామెంట్స్ గురించి తాను మాట్లాడాలనుకోవడం లేదన్నారు. నేను చరిత్రకారుడిని కాదు. నటుడిని మాత్రమే. ఈ సినిమాపై ఎవరెవరో చెప్పే మాటలు వినాలనుకోవడం లేదు. మేము గొప్ప సినిమాను ప్రజలకు అందించాలనుకుంటున్నాం. అలాగే ఈ చిత్రాన్ని పుస్తకం ఆధారంగా తెరకెక్కించాం. జలియన్ వాలాబాగ్‌పై ఎన్నో కథలు విన్నాం. అన్ని విషయాల గురించి తెలుసుకున్న తర్వాతే దీన్ని రూపొందించాం. మా తాతయ్య ఈ ఊచకోతకు ప్రత్యక్ష సాక్షి. ఆయన చిన్నప్పటినుంచి దీని గురించి నాకు ఎన్నో కథలు చెప్పారు. అందుకే ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. అందుకే ఈ సినిమాలో భాగం కావాలనుకున్నాను అని తెలిపారు. అక్షయ్ ఈ సినిమాలో శంకరన్ నాయర్ పాత్రలో నటించారు. జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన న్యాయవాదిగా కనిపించనున్నారు.

# మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిపై చీటింగ్ కేసు

హైదరాబ : హాస్పిటల్‌కు సామగ్రి ఉపయోగించుకొని చెల్లించాల్సిన బకాయిని చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్న టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిపై చీటింగ్ కేసు నమోదైంది. పేట్ బషీరాబాద్ పోలీస్ పరిధి జీడిమెట్ల విలేజ్‌లో ఉండే హౌస్ కీపింగ్ కాంట్రాక్టర్ ఏసుబాబుకు చెందిన సంస్థ నుండి ఎమ్మెల్యేకు సంబంధించిన అరుంధతి ఆసుపత్రిలో క్లీనింగ్ కాంట్రాక్టు కింద 50 లక్షల రూపాయల పనులు జరిగాయి. దీనికి సంబంధించిన బకాయి, డబ్బులు చెల్లించకుండా ఎమ్మెల్యే ఇబ్బంది పెడుతున్నాడంటూ యేసుబాబు అనే వ్యక్తి పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు స్పందించిన పోలీసులు మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి పై విచారణ జరిపారు. విజన్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్‌ను రూ. 20 లక్షలు మోసం చేశారంటూ మర్రి రాజశేఖర్‌పై చీటింగ్ కేసు నమోదు చేశారు. విజన్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్ ద్వారా అరుంధతి హాస్పిటల్‌కు 40 మంది సిబ్బంది కేటాయింపు జరిగిందని, వారు పనులు చేశారని మొత్తం రూ.50 లక్షలు ఇచ్చేందుకు ఒప్పుకున్న రాజశేఖర్‌రెడ్డి పలు దఫాలుగా రూ.30 లక్షలు చెల్లించి మిగతావి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ డబ్బులు ఇవ్వాలని అడిగితే ఏం చేసుకుంటావో చేసుకో అంటూ బాధితున్ని బెదిరించాడని ఏసుబాబు తెలిపారు. దీంతో దిక్కుతోచక బాధితుడు ఏసుబాబు ఎమ్మెల్యే డబ్బులు ఇవ్వడం లేదంటూ పోలీసులను ఆశ్రయించగా పోలీసులు రాజశేఖర్ రెడ్డిపై బిఎన్ఎస్ చట్టం ప్రకారం చీటింగ్ కేసు నమోదు చేశారు.

# అనూషను వదిలించుకునే యత్నం

### అందుకే హత్య చేసిన జ్ఞానేశ్వర్
### వివరాలు వెల్లడించిన ఎసిపి

విశాఖపట్నం : పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గర్భిణీ అనూషను భర్త గొంతు నులిమి హత్య చేసిన ఘటనలో ఏసీపీ అప్పలరాజు సంచలన విషయాలు వెల్లడించారు. జ్ఞానేశ్వర్, అనూష ప్రేమించుకున్నారని, 2022లో సింహాచలంలో ప్రేమ వివాహం చేసుకున్నారని ఆయన తెలిపారు. నిందితుడు హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ఉద్యోగం చేస్తున్నట్లు వెల్లడించారు. అయితే అనూషను వదిలించుకోవాలని జ్ఞానేశ్వర్ కొన్నాళ్లుగా చూస్తున్నాడని, ఈ క్రమంలోనే పలు నాటకాలు ఆడినట్లు- తెలిపారు. తొలుత తనకు క్యాన్సర్ ఉందని, వేరే పెళ్లి చేసుకోవాలని అనూషపై జ్ఞానేశ్వర్ ఒత్తిడి చేసినట్లు- ఏసీపీ పేర్కొన్నారు. ఆమె అంగీకరించకపోవడంతో మరికొన్నాళ్లకు మరో నాటకం ఆడాడని చెప్పారు. తనకు పెళ్ళైనట్లు- తల్లిదండ్రులకు తెలియదని, వారికి తెలిస్తే ఇద్దరినీ చంపేస్తారని అనూషకు చెప్పాడని తెలిపారు. అందుకే విడాకులు తీసుకుందామని మరోసారి ఒత్తిడి చేసినట్లు వెల్లడించారు. ఆ ప్రయత్నాలేవీ ఫలించకపోవడంతో అనూషను జ్ఞానేశ్వర్ గొంతు నులిమి హత్య చేసినట్లు ఏసీపీ అప్పలరాజు వెల్లడించారు. మంగళవారం డెలివరీ ఉండగా.. సోమవారం రాత్రే ఆమెను హతమార్చాడని అప్పలరాజు తెలిపారు. ఏమీ తెలియనట్లు- మళ్లీ పడుకున్నాడని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం బంధువులు లేపినా.. అనూష లేవలేదని, అయితే వారితోపాటే అతనూ నిద్ర లేపుతున్నట్లు నటించాడని తెలిపారు. జ్ఞానేశ్వర్‌ను అదుపులోకి తీసుకున్నామని, తనను అనుమానించడంతోనే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని ఏసీపీ వెల్లడించారు. నిందితుడిపై హత్య నేరం కింద కేసు నమోదు చేశామని, పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు- ఏసీపీ అప్పలరాజు తెలిపారు.

# ట్యాంక్బండ్ వరకు బిజెపి బైక్ ర్యాలీ

హైదరాబాద్ : అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు బిజెపి బైకు ర్యాలీ నిర్వహించింది. బైకు ర్యాలీలో బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, లక్ష్మణ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ పేరిట రాజ్యాంగాన్ని కాంగ్రెస్ హత్య చేసిందని ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని తూట్లు- పొడిచేలా రాహుల్ గాంధీ వ్యవహరించారని మండిపడ్డారు. ఒడిదుడుకులు ఎదుర్కొన్నా రాజ్యాంగం నిలబడిందంటే అంబేద్కర్ గొప్పదనమేనని కిషన్ రెడ్డి కొనియాడారు. అంబేద్కర్ నెట్ వర్క్ పేరుతో 5 ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దామని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచేలా చేసిన ఘనత ప్రధాని మోదీదే అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# విశ్వజ

# రోజూ గుప్పెడు ఇవి తింటే చాలు..



### 17 రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ!

జీవిత ప్రయాణంలో ప్రతి మలుపులోనూ ఎన్నో ప్రశ్నలు మనల్ని వెంటాడుతుంటాయి. కానీ, మన ఆరోగ్యం విషయానికి వస్తే, సమాధానం మన ప్లేట్‌లోనే దాగి ఉంది! మనం తినే ప్రతి ముద్ద, మన కణాల నిర్మాణానికి పునాది వేస్తుంది. అది ఆరోగ్యాన్ని పెంచే అమృతమా, లేక వ్యాధులను ఆహ్వానించే విషమా అనేది మన చేతుల్లోనే ఉంది. శరీరానికి నిజమైన సూపర్ ఫుడ్స్ నేటి వేగవంతమైన జీవనశైలిలో, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఎర్ర మాంసాలు , చక్కెర పానీయాలు మన దైనందిన జీవితంలో భాగమైపోయాయి. ఇవి రుచికి బాగుండొచ్చు కానీ, వీటి ప్రభావం మాత్రం భయంకరమైనది. ఈ ఆహారపు అలవాట్లు కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే నిరాశ చెందాల్సిన అవసరం లేదు. ప్రకృతి మనకు అద్భుతమైన రక్షణ కవచాన్ని కూడా ఇచ్చింది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు , ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు యాంటీఆక్సిడెంట్లను , కణాలను దెబ్బతినకుండా రక్షించే సమ్మేళనాలను అందిస్తాయి. ఇవి మన శరీరానికి నిజమైన సూపర్ హీరోలు! %కాశ్రీంశీ =ము౦% తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు..!! చిన్నవే .. కానీ మేలులో అపారం: "ప్రతి భోజనం ఆరోగ్యం , హాని మధ్య ఒక ఎంపిక" అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారంతో సహా జీవనశైలి మార్పుల ద్వారా 30-50% క్యాన్సర్ కేసులను నివారించవచ్చని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. డ్రై ఫ్రూట్స్ వివిధ రకాల క్యాన్సర్లను నివారించడంలో సహాయపడతాయని కనుగొన్నారు. డ్రై ఫ్రూట్స్... చిన్నవిగా కనిపించే ఈ ఆహార పదార్థాలు, మన ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం అపారం! జీవితకాలం పెంపు : "70 సంవత్సరాలు , అంతకంటే ఎక్కువ వయస్సు గల వారిపై జరిపిన అధ్యయనంలో ఆసక్తి విషయాలు వెలుగులోకి వచ్చాయి. రోజువారీ నట్స్ వినియోగం ఆరోగ్యకరమైన జీవితకాలంతో సంబంధం కలిగి ఉందని కనుకొన్నారు. ఈ అధ్యయనంలో 9,916 మంది పాల్గొన్నారు. వారిలో సాధారణ తీసుకోవడం లేనిది, అరుదుగా, వారానికి లేదా రోజువారీగా వర్గీకరించారు. వారానికి మూడు లేదా అంతకంటే ఎక్కువ సేర్వింగ్స్ నట్స్ తీసుకోవడం వల్ల మరణాలు, క్యాన్సర్ మరణాలతో పాటు అన్ని కారణాల మరణాల ప్రమాదాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు గట్టిగా చెబుతున్నారు. 17 రకాల క్యాన్సర్ల ప్రమాద ముప్పును రక్షణ: ప్రతిరోజూ గుప్పెడు డ్రై ఫ్రూట్స్ తినడం వలన రొమ్ము, పెద్దప్రేగు , క్లోమ క్యాన్సర్‌లతో సహా ఏకంగా 17 రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు , ఖనిజాలు పుష్కలంగా ఉన్న బాదం, వాల్‌నట్స్, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ ఆక్సీకరణ ఒత్తిడి , మంటను తగ్గిస్తాయి. ఈ ఆక్సీకరణ ఒత్తిడి , మంటలే క్యాన్సర్ అభివృద్ధికి ప్రధాన కారకాలు.' వాల్‌నట్స్‌లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, పాలీఫెనోల్‌లు ఉన్నాయి, ఇవి కణితి పెరుగు దలను నిరోధిస్తాయి. బాదం , ఎండుద్రాక్ష ఫైబర్ అధికంగా ఉంటాయి, ఇది ప్రేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది . పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మీ ఆహారంలో డ్రై ఫ్రూట్స్ మిశ్రమాన్ని చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా క్యాన్సర్‌కు వ్యతిరేకంగా సహజమైన, పోషక-నిండిన రక్షణగా కూడా పనిచేస్తుంది. కనుక మీ ఆహారపు అలవాట్లు అంతంత మాత్రంగా ఉన్నా, డ్రై ఫ్రూట్స్ మాత్రం మీ ఆరోగ్యానికి ఒక వరంలా పనిచేస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. కాబట్టి ఇప్పుడే మీ ఆహారపు అలవాట్లను మార్చుకోండి, డ్రై ఫ్రూట్స్‌ను మీ డైట్‌లో చేర్చుకోండి.



## రాత్రి భోజనం మానేస్తే నిజంగానే బరువు తగ్గుతారా?

### ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే?

మనమందరం క్రమం తప్పకుండా మూడు పూటలా భోజనం చేస్తుంటాము. కొంతమంది ఉదయం తినడం మానేసి మధ్యాహ్నం, రాత్రుళ్ళు తింటుంటారు. అయితే ఎప్పుడైతే ఈ ఫిట్నెస్ కోచెస్ వచ్చారో, అప్పటి నుంచి చాలా మంది రాత్రుళ్ళు భోజనం మానేస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు బరువు తగ్గొచ్చని చెబుతున్నారు. ఇంతకీ రాత్రుళ్ళు భోజనం మానేస్తే నిజంగానే బరువు తగ్గుతారా? ఆరోగ్య నిపుణులు దీనిపై ఏమంటున్నారు? భోజనం మానేస్తే ఎలాంటి ఉపయోగాలు కలుగుతాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. బరువు తగ్గడం: రాత్రి భోజనం మానేయడం వల్ల శరీరానికి అందే కేలరీల సంఖ్య తగ్గుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. రాత్రి సమయంలో మన శారీరక శ్రమ తక్కువగా ఉంటుంది, కాబట్టి అదనపు కేలరీలు కొవ్వుగా మారే అవకాశం ఉంది. రాత్రి భోజనం మానేయడం ద్వారా ఈ ప్రక్రియను నివారించవచ్చు. "అయిదు నిమిషాల్లో సూపర్ టేస్టీ ఎగ్ బుర్జీ.. సింపుల్‌గా ఎలా చేసుకోవాలంటే?" జీర్ణక్రియ మెరుగుదల: రాత్రి భోజనం మానేయడం వల్ల జీర్ణవ్యవస్థకు విశ్రాంతి లభిస్తుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. రాత్రి పూట ఆహారం తినడం వల్ల కొందరికి జీర్ణ సమస్యలు వస్తాయి, అలాంటప్పుడు రాత్రి భోజనం మానేయడం మంచిది. "కోడిగుడ్డు ఎల్లిపాయ కారం..ఇలాంటి రుచి జన్మలో మరెక్కడా దొరకదు, ఎలా చేయాలంటే" నిద్ర నాణ్యత: రాత్రి ఆలస్యంగా భోజనం చేయడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. రాత్రి భోజనం మానేయడం లేదా తేలికపాటి భోజనం చేయడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. "అద్భుతమైన పౌష్టికాహారం ఇదే..దయాబెటిస్ ఉన్నోళ్లు కూడా తినొచ్చు,జొన్న ఖిచిడి ఎలా చేయాలంటే" పోషకాహార లోపం: రాత్రి భోజనం మానేయడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోవచ్చు. దీనివల్ల బలహీనత, అలసట, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆకలి మరియు అతిగా తినడం: రాత్రి భోజనం మానేయడం వల్ల మరుసటి రోజు ఉదయం ఆకలి ఎక్కువగా ఉంటుంది, ఇది అతిగా తినడానికి దారితీస్తుంది. దీనివల్ల బరువు తగ్గడానికి బదులుగా పెరిగే అవకాశం ఉంది.

# నల్ల పసుపు మీ వంటింట్లో ఉంటే ఆరోగ్యం మీ వెంటే..

### క్యాన్సర్‌తో సహా ఈ రోగాలు మాయం!




పసుపు అంటేనే ఆరోగ్యానికి మేలు చేసే దివ్య ఔషధం. అలాంటిది నల్ల పసుపు అంటే దాని ప్రయోజనాలు మరింత ఎక్కువగా ఉంటాయనడంలో సందేహం లేదు. నల్ల పసుపు (బ్లాక్ టర్మెరిక్) చూడటానికి నలుపు రంగులో ఉన్నప్పటికీ, దీని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం అమోఘం. సాధారణ పసుపులో ఉండే గుణాలే కాకుండా, నల్ల పసుపులో ప్రత్యేకమైన పోషకాలు, ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి మన శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. నల్ల పసుపులోని పోషకాలు, ఔషధ గుణాలు: నల్ల పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది, కణాలను నష్టం నుండి కాపాడుతుంది. అంతేకాకుండా, ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా తగినంత మొత్తంలో లభిస్తాయి. %కాశ్రీంశీ =ము౦% తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు..!! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: నల్ల పసుపులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇది ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. నల్ల పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలో ఎక్కడైనా వాపు, నొప్పి ఉన్నా, నల్ల పసుపు తీసుకోవడం వల్ల ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, ఇతర వాపు సమస్యలకు ఇది చక్కటి పరిష్కారం. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: నల్ల పసుపు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది దయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరమైనది. నల్ల పసుపు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. క్యాన్సర్ నివారణలో సహాయపడుతుంది: నల్ల పసుపులో క్యాన్సర్ నిరోధక లక్షణాలు కూడా ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుందని నమ్ముతారు. ఇది ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది: నల్ల పసుపు చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఇది మొటిమలు, మచ్చలు, చర్మంపై ఇతర సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మాన్ని యవ్వనంగా, కాంతివంతంగా ఉంచడానికి నల్ల పసుపు ఉపయోగపడుతుంది. నల్ల పసుపును ఎలా ఉపయోగించాలి: నల్ల పసుపును కూరల్లో, పప్పుల్లో, ఇతర వంటకాల్లో సాధారణ పసుపులాగే ఉపయోగించవచ్చు. ఈ పొడిని పాలల్లో లేదా నీళ్లలో కలిపి తాగవచ్చు. చర్మ సమస్యల కోసం నల్ల పసుపు పేస్ట్‌ను చర్మంపై నేరుగా అప్లై చేయవచ్చు. నల్ల పసుపు క్యాప్సూల్స్ కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వాటిని వైద్య సలహా మేరకు తీసుకోవచ్చు. అయితే నల్ల పసుపు సాధారణంగా సురక్షితమైనది అయినప్పటికీ, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్య సలహా తీసుకున్న తర్వాతే ఉపయోగించడం మంచిది.

# మార్కెట్

## అల్ట్రాటెక్‌లో కేశోరాం విలీనం

ఆదిత్యా బిర్లా గ్రూపునకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌లో బీకే బిర్లా గ్రూపునకు చెందిన కేశోరాం సిమెంట్ విలీనమయ్యాయి. ఇందుకు సంబంధించి పెద్దపల్లి జిల్లాలోని పాలకుర్తి మండలం బసంత్‌నగర్ వద్ద ఉన్న యూనిట్‌లో ఇందుకు సంబంధించి అధికారిక కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50 ఏండ్ల క్రితం ఉత్తర తెలంగాణలోని బసంత్‌నగర్‌లో బీకే బిర్లా సిమెంట్ ప్లాంట్‌ను నెలకొల్పారు. ఆతర్వాతి క్రమంలో ఇక్కడే కేశోరాం సిమెంట్‌ను ఉత్పత్తి చేశారు. ప్రస్తుతం ఈ కేశోరాం సిమెంట్‌ను ఆదిత్యా బిర్లా గ్రూపు కొనుగోలు చేయడంతో ఇకనుంచి ఈ ప్లాంట్‌లో అల్ట్రాటెక్ సిమెంట్‌ను ఉత్పత్తి చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి శనివారం ఈ యూనిట్‌లో కార్మికులు, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు, ఉద్యోగులతో సమావేశం ఏర్పాటుచేసి, అధికారికంగా అల్ట్రాటెక్ లోగోను ఆవిష్కరించారు.




# అమల్లోకి ట్రంప్ టారిఫ్‌లు.. మార్కెట్‌లు విలవిల..

### రిలయన్స్ సహా బ్లూ చిప్ కంపెనీలకు నష్టాలు..!



కెనడా, మెక్సికో, చైనాల నుంచి దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెంచిన టారిఫ్ అమల్లోకి రావడంతో అంతర్జాతీయ మార్కెట్లతోపాటు దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా మంగళవారం భారీగా పతనం అయ్యాయి. విదేశీ మదుపర్లు నిర్విరామంగా పెట్టుబడులు ఉపసంహరిస్తుండటంతో వరుసగా మూడోసెషన్‌లోనూ నష్టాల పాలైన బీఎస్ఈ - 50 ఇండెక్స్ సెన్సెక్స్ మంగళవారం 96 పాయింట్ల పతనంతో 73 వేల పాయింట్ల దిగువన స్థిర పడింది. బీఎస్ఈ సెన్సెక్స్ 96.01 పాయింట్లు నష్టపోయి 72,989.93 పాయింట్ల వద్ద స్థిర పడింది. బీఎస్ఈ-30లో 18 స్టాక్స్ నష్టాలతో ముగిస్తే, 12 స్టాక్స్ లాభాలతో స్థిర పడ్డాయి. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 452.4 పాయింట్ల నష్టంతో 72,633.54 పాయింట్ల కనిష్టానికి పతనమైనా ట్రేడింగ్ ముగిసే సమయానికి రికవరీ సాధించింది. మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ వరుసగా పదో సెషన్‌లో నష్టాలతో ముగిసింది. 36.65 పాయింట్లు పతనమై 22,082.65 పాయింట్ల వద్ద స్థిర పడింది. ట్రేడింగ్ ప్రారంభంలోనే 22 వేల దిగువన 21,974.45 పాయింట్ల వద్ద ట్రేడయింది. అంతర్గత ట్రేడింగ్‌లో నష్టాల నుంచి రికవరీ సాధించింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్‌లో బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, మారుతి సుజుకి ఇండియా, టైటాన్, హిందూస్థాన్ యూనీ లివర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టాలతో ముగిశాయి. మరోవైపు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), జొమాటో, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), అదానీ పోర్ట్స్, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, హెచ్డీఎఫసీ బ్యాంకు లాభ పడ్డాయి. ఆసియా మార్కెట్లలో టోక్యో, హాంకాంగ్, సియోల్ నష్టాలతో ముగిస్తే, షాంఘై లాభాలతో స్థిర పడింది. యూరోపియన్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. సోమవారం అమెరికా మార్కెట్‌లు నష్టపోయాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.37శాతం పతనమై 70.64 డాలర్లు పలుకుతోంది. సోమవారం నాడు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.4,788.29 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

### విదేశీ మదుపర్ల బెంగ.. రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్స్‌పై అమ్మకాల ఒత్తిడి..

నష్టాలతో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు..!

నిరంతరాయంగా విదేశీ మదుపర్లు నిధులు విత్‌డ్రా చేయడంతో బ్లూ చిప్ కంపెనీలు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి నెలకొంది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ నష్టాలతో ముగిశాయి. వరుసగా రెండో సెషన్‌లో బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 112.16 పాయింట్లు (0.15శాతం) నష్టపోయి 73,085.94 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 73,649.72పాయింట్ల గరిష్టం నుంచి 72,784.54 పాయింట్ల కనిస్ట స్థాయికి పతనమైంది. ఇక, మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ వరుసగా తొమ్మిదో రోజు నష్టాలతో ముగిసింది. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి 5.40 పాయింట్ల పతనంతో 22,119.30 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 120 పాయింట్లు పతనమై 22,004.70 పాయింట్లకు పడిపోయింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి ఇండియా, యాక్సిస్ బ్యాంక్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్ తదితర స్టాక్స్ నష్టపోయాయి. మరోవైపు అల్ట్రాటెక్ సిమెంట్, భారతీ ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, లార్సెన్ అండ్ టర్బో, ఎస్బీఐ తదితర స్టాక్స్ లాభ పడ్డాయి. ఆసియా మార్కెట్లలో టోక్యో, హాంకాంగ్ లాభాలతో ముగిస్తే, షాంఘై నష్టాలతో స్థిర పడింది. సియోల్ స్టాక్ మార్కెట్‌కు సోమవారం సెలవు. యూరోపియన్ మార్కెట్లు సానుకూలంగా స్థిర పడ్డాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 0.58 శాతం తగ్గి 72.89 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.

# తరచూ అగ్నిప్రమాదాలు

## ఆందోళనలో స్థానిక ప్రజలు



అనకాపల్లి : అనకాపల్లి పరిసరాల్లో తరచూ అగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. లోపభూయిష్టమైన పర్యవేక్షణతో అనకాపల్లి జిల్లాలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాల ఘటనలు మరవక ముందే అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఆదివారం బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించి ఎనిమిది మంది మృతి చెందడంతో ఒక్కసారిగా జిల్లా ప్రజలు ఉలిక్కిపడ్డారు. 2015లో ఎస్.రాయవరం మండలం గోకులపాడులో ఏడుగురు, 2022లో సబ్బవరం మండలం చిన్నయాతపాలెంలో ముగ్గురు దుర్మరణం చెందారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో ప్రమాదాలు చోటు-చేసుకుంటున్నా ప్రమాద నివారణ చర్యలు, నియంత్రణ పద్ధతులు పాటించడం లేదు. బాణసంచా వ్యాపారం లాభసాటిగా ఉండడంతో కొంతమంది తయారీ కేంద్రాలకు అనుమతులు తీసుకుంటు-న్నారు. అయితే. అనుమతుల జారీకి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించడంలో అధికార యంత్రాంగం వైఫల్యం కొట్టిచ్చినట్లు- కనబడుతోంది. రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ, విద్యుత్ భద్రత వంటి పలు అంశాలను తరచూ పర్యవేక్షించాల్సి ఉంది. తమకున్న పలుకుబడితో అనుమతులు ఇవ్వడమే తప్ప, దాని నిర్వహణపై అధికారులు కనీస పర్యవేక్షణ చేయడం లేదు. ఫలితంగా ప్రమాదాలు చోటు-చేసుకుంటు-న్నాయి. బాణసంచా తయారీలో పొటాషియం, నైట్రేట్, సల్ఫర్ వంటి పేలుడు లక్షణాలు ఉన్న రసాయనాలను వినియోగిస్తున్నప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వెంటిలేషన్ ఉండాలి. రసాయనాల మిశ్రమంలో సరైన శిక్షణ కార్మికులకు ఇవ్వకుండా పనిలో పెట్టు-కోవడం కూడా ప్రమాదాలకు దారి తీస్తోంది. అనకాపల్లి జిల్లాలోని కశింకోట, కొత్తకోట, రాంబిల్లి, యలమంచిలి, నర్సీపట్నం, ఎస్.రాయవరం, సబ్బవరం ప్రాంతాల్లో అనధికారికంగా బాణసంచా కేంద్రాలు నడుస్తున్నాయి. స్థానిక పోలీసు, రెవెన్యూ అధికారులతో ఉన్న సంబంధాలతో వాటి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఊరికి దూరంగా పొలాలు, కొబ్బరి తోటల్లో షెడ్లు ఏర్పాటు- చేసుకొని ఈ తరహా కేంద్రాలు నిర్వహిస్తున్నారు. పేలుడు పదార్థాల చట్టం 1884 ప్రకారం రూపొందించిన నియమాలను నిర్వాహకులు పాటించడం లేదు. తయారీ లైసెన్సు, నిల్వ లైసెన్సు, విక్రయం, రవాణా వంటి లైసెన్సులు తీసుకోవాల్సి ఉన్నా ఆ నిబంధనలు పాటించకుండానే బాణసంచా వ్యాపారం సాగిస్తున్నారు. ఫార్మా పరిశ్రమల్లో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ జరిగిన ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. అచ్యుతాపురం సెజ్‌లోని వివిధ కంపెనీల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు కార్మికులు, విష్ణు కెమికల్‌లో ఒకరు, పరవాడలోని విశాఖ ఫార్మా సిటీ-లో శాంపిల్స్ సేకరిస్తుండగా ల్యాబ్ -టె-క్నీషియన్ మరణించారు. అనేక కంపెనీల్లో జరిగిన ప్రమాదాలతో ఇతర రాష్ట్రాలకు చెందిన కాంట్రాక్టు కార్మికులు గాయపడ్డారు. యాజమాన్యాలు భద్రత ప్రమాణాలు పాటించకపోవడం, కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వకపోవడంతో ప్రమాదాల పాలయ్యారు.

# అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలు

## మామడి,బొప్పాయి పంటలకు తీవ్రనష్టం

విజయవాడ : అకాల వర్షాలు పంటలను దెబ్బతీసాయి. అన్నదాతలు కోరుకోలేకుండా చేశాయి. అన్నదాతలకు అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వర్షాలు, వడగండ్ల వానకు భారీగా పంట నష్టం వాటిల్లింది. ఈదురుగాలతో కూడిన వర్షంతో పంటలు నేలరాలాయి. చేతికొచ్చిన పంట నేలకొరగడంతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రధానంగా మామిడి, బొబ్బాయి, మొక్కజొన్న పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరు నియోజకవర్గంలో భారీ ఈదురు గాలులతో ఆకాల వర్షం పడటంతో పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. పగలు ఎండ వేడి సాయంత్రం గాలి దుమ్ములతో ప్రజానీకం తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి. ఈదురు గాలులకు పలు చోట్ల భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. తిరువూరు పట్టణంలో గాలులకు హోర్డింగ్‌లు, కరెంటు- స్థంబాలు నేలకొరిగాయి. తిరువూరు పట్టణంలో రాత్రి నుంచి కరెంట్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి తిరువూరు మార్కెట్ యార్డ్‌లో 1000కి పైగా ధాన్యం బస్తాలు తడిసిముద్దయ్యాయి. ఆరుగాలం కష్టంచి పండిన ధాన్యం తడవటంతో తీవ్ర నష్టం వాటిల్లింది అని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. తిరువూరు నియోజకవర్గంలో ఈదురు గాలుల బీభత్సం సృష్టించాయి. మామిడి, బొబ్బాయి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన మొక్కజొన్న, బొబ్బాయి,మామిడికాయలు నెలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికే లక్షల రూపాయలు పెట్టు-బడి పెట్టామని వరి పంట చేతికొచ్చిన సమయంలో పంట నష్టం జరగడంతో తీవ్రంగా నష్టపోయామని రైతుల ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి తమకు నష్ట పరిహారం అందచేయాలని రైతులు కోరుతున్నారు. ఇటు- తెలంగాణలోనూ రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. అకాల వర్షాలతో రైతులు బెంబేలెత్తి పోతున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. వరంగల్, జనగామ, సమీప గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఈ వర్షాని వడగళ్ల వాన ధాటికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రధానంగా మామిడి రైతులు అయితే తీవ్రంగా నష్టపోయారు.

# గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు

## పశువులకు సరైన దాణా పెట్టలేదు

## దాణా పేరుతో 78 లక్షలు నొక్కేశారు

## టిటిడి ఇవో శ్యామల రావు ఆరోపణ

తిరుపతి : గత ప్రభుత్వ హయాంలో ... తిరుమల గోశాలలో గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారని టిటిడి ఈఓ శ్యామలారావు సంచలన ఆరోపణ చేశారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈఓ మాట్లాడుతూ ... గత ప్రభుత్వ హయాంలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. పురుగులు పట్టిన ఫీడ్ ను గోవులకు తాగించారనీ, కాలం చెల్లిన మందులను వినియోగించారునీ, వ్యాధి సోకిన గోవులను...మిగతా గోవులతో కలిపేశారనీ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను గోశాల లోపలికి కూడా అనుమతించలేదు అని చెప్పారు. గతంలో ఉన్న గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి టిటిడి విజిలెన్స్ ను గోశాలలోకి రానివ్వలేదని అన్నారు. అక్రమ బాగోతం బయటపడుతుందని హరినాథరెడ్డి విజిలెన్స్ ను అడ్డుకున్నారని చెప్పారు. భూమన కరుణాకర్ రెడ్డి ... గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారు అని సంచలన ఆరోపణ చేశారు. గోశాలలో నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. గత పాలకమండలి గోశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రెండుసార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదని ఈవో శ్యామలరావు అన్నారు.నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారు. పురుగులు పట్టేసి వినియోగించుకోలేని నీళ్లు పట్టిస్తారా విజిలెన్స్ వాళ్లు వెళ్లేందుకు కూడా గతంలో అనుమతించలేదు. హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా.. గోశాల ఆవరణలో చెల్లాచెదురుగా మెడిసిన్స్ పడేశారు. మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి. గత ప్రభుత్వ హయాంలో తితిదే ఐటీ విభాగంలో ఉన్నతస్థాయి అధికారి నియామకంలో నిబంధనలు గాలికొదిలేశారు. జీఎం స్థాయి అధికారి నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డారు. ఐటీ విభాగం వైఫల్యంతో భారీగా అక్రమాలు జరిగాయి. ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవల టికెట్ పొందారు. ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నాయి. అన్న ప్రసాదంలో నాణ్యత లోపించింది. స్వామివారికి ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పలు అక్రమాలు చేశారు. రూ.3 కోట్ల విలువైన సరకులకు రూ.25 కోట్లు- చెల్లించారు. జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సీఎం చంద్రబాబును కలిశా. తితిదేలో వ్యవస్థలు పాడయ్యాయి.. వాటిని సరిచేయాలని ఆయన చెప్పారు. పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టాం. భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచామని ఈవో శ్యామలరావు తెలిపారు.

# మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం

హైదరాబాద్ : వైకాపా హయాంలో ఎపిలో జరిగిన మద్యం కుంభకోణంపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరపున అన్నీ తానై వ్యవహరించారనే అభియోగాలు ఎదుర్కొంటు-న్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో సిట్ బృందం సోదాలు చేస్తోంది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఇప్పటివరకు మూడుసార్లు నోటీ-సులు ఇచ్చినా ఆయన బేఖాతరు చేశారు. విచారణకు రాకుండా పరారయ్యారు. మద్యం కేసులో విచారణకు హాజరుకావాలంటూ మార్చి 28, 29వ తేదీల్లో వరుసగా రెండుసార్లు సిట్ నోటీ-సులిచ్చినా ఆయన పట్టించుకోలేదు. ఈ కేసులో తనకు ఏ ప్రాతిపదికన నోటీ-సులిచ్చారో చెప్పాలంటూ .. సిట్ నోటీసుల్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. వాటిలో తాము జోక్యం చేసుకోబోమని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ కసిరెడ్డికి తగినంత సమయమిస్తూ ఏప్రిల్ 9న విచారణకు రావాలంటూ ఏప్రిల్ 5న సిట్ అధికారులు మూడోసారి నోటీ-సులిచ్చారు. ఈసారి కూడా ఆయన విచారణకు రాలేదు. ం

# దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు

## బ్రిటిష్ సామ్రాజ్యంలోనే అంబేడ్కర్ పట్టు

## విభేదించిన గాంధీ మహాశయుడు

న్యూఢిల్లీ : భారతదేశంలో1919 మాంటేగ్ చేమ్స్ ఫర్డ్ సంస్కరణలు ఎలా పనిచేస్తు న్నాయో అధ్యయనం చేయడానికి, నూతన రాజ్యాంగ సంస్కరణల కోసం సూచించేందుకు ఏర్పాటు చేసిన సైమన్ కమిషన్ భారతదేశాన్ని 1928లో పర్యటించింది. ఆ పర్యటన అనంతరం ఆ కమిటీ బ్రిటిష్ ప్రభుత్వానికి అందించిన నివేదికను చర్చించడానికి బ్రిటిష్ ప్రభుత్వం మూడు రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పరచింది. ఈ సమావేశాలు 1930, 1931, 1932 లలో జరిగాయి. ఈ మూడు సమావేశాలకు అంబేద్కర్ హాజరు కాగా రెండవ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ తరపున గాంధీ హాజరు అయ్యారు. ఈ సమావేశాంలోనే గాంధీకి అంబేద్కర్‌కు మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. అంబేద్కర్ దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ఇవ్వాలని పట్టుబట్టగా, అలా ఇస్తే హిందూ సమాజం విచ్ఛిన్నమవుతుందని అందుకు గాంధి ఒప్పుకోలేదు. ఏకాభిప్రాయం కుదరక పోవడంతో రెండవ రౌండ్ టేబుల్ సమావేశం నుండి గాంధీ బయటకు వచ్చేసారు. 1932 లో రామ్సే మెక్ డోనాల్డ్ 'కమ్యూనల్ అవార్డు'ను ప్రకటించడం జరిగింది. దీని ప్రకారం దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ప్రతిపాదించారు. ఈ ప్రకటన వెలువడే నాటికి గాంధి శాసనోల్లంఘన ఉద్యమంలో భాగంగా అరెస్ట్ అయి ఎరవాడ జైలులో ఉన్నారు. ఈ ప్రకటన గూర్చి తెలుసుకొని గాంధీ నిరాహారదీక్ష చేపట్టారు. అంబేద్కర్ పై నైతిక ఒత్తిడి పెరిగింది. చివరికి గాంధీకి అంబేద్కర్‌కు మధ్య పూనా ఒప్పందం కుదిరి కమ్యూనల్ అవార్డ్ కన్నా ఎక్కువ స్థానాలు ఉమ్మడి నియోజక వర్గాలలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. దీని తర్వాత గాంధి 'హరిజన్ సేవక్ సమాజ్' ఏర్పరచి అస్పృస్యత నివారణకు కృషి చేసాడు. అంబేద్కర్ ను కూడా ఇందులో భాగస్వామిని చేసాడు.. కాని అంటరానితన నిర్మూలనలో గాంధీకున్న చిత్తశుద్ధి మిగిలిన కాంగ్రెస్ నాయకులకు లేదు. దీనితో అంబేద్కర్ గాంధి ఉద్యమం నుండి బయటకు వచ్చి ప్రత్యేకంగా దళిత సమస్య పరిష్కారానికి ఆలిండియా డిప్రేస్సేడ్ క్లాస్ కాంగ్రెస్, ఆలిండియా షెడ్యూల్ కాస్ట్ ఫెడరేషన్ వంటి అనేక రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా దళితులను సమీకరించే ప్రయత్నం చేసారు. ఈ సందర్భంలో క్విట్ ఇండియా ఉద్యమం, ఆ తరువాత దేశ విభజనతో కూడిన స్వాతంత్య్రం రావడం జరిగాయి.

# అంబేడ్కర్ స్పూర్తి కోసం పోరాడుదాం

## జయంతి సందర్భంగా బాబు, లోకేశ్ నివాళి

అమరావతి : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు. ఆ మహాశయుని వాక్కు స్పూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు. దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నానని ఏపీ విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తుచేసుకున్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టు-కుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# దేశ నిర్మాణంలో అంబేడ్కర్ పాత్ర చిరస్మరణీయం

## నివాళి అర్పించిన మంత్రులు

అమరావతి : భారత రాజ్యాంగ నిర్మాత బీ ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి మంత్రులు నివాళి అర్పించారు. రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాళులు అర్పించారు. భారత దేశ అగ్రగణ్య మేధావుల్లో బీఆర్ అంబేద్కర్ ఒకరని స్మరించుకున్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణంలో ఆయనది చాలా కీలక పాత్ర అని గుర్తుచేసుకున్నారు. దేశంలోని పౌరులందరికీ సమానత్వం, గౌరవం కల్పించాలని పరితపించారని అన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతం పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని తెలిపారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారుడని చెప్పారు. మహిళలు, కార్మికుల హక్కుల సాధన కోసం ముందుండి నడిచిన నేత అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు నేటికి కూడా ఎంతో ఆచరణీయమని ప్రశంసించారు. రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి నివాళి అర్పించారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై అంబేద్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారని తెలిపారు. రాజ్యాంగ ఫలాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. అంబేద్కర్ ది విగ్రహం కాదు దళితుల ఆత్మ గౌరవానికి చిహ్నమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు. పీ4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేసేందుకు చంద్రబాబు పాటు-పడుతున్నారని చెప్పారు. అంబేద్కర్ కలలు కన్న సమాజం కూటమి పాలనతోనే సాధ్యమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఉద్ఘాటించారు.

# గచ్చీబౌలి భూముల ప్రధాని అసత్యాలు

## వివరాలు తెలుసుకోకుండా విమర్శలు

## మండిపడ్డ ఎంపి చామల కిరణ్



హైదరాబాద్ : కకంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని మోదీ వాస్తవాలకు దూరంగా మాట్లాడారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఇక్కడి బిజెపి నేతలు ఇచ్చిన తపపుడు సమాచారంతో మాట్లాడడం సరికాదన్నారు. నిజాలు తెలుసుకుని ఉంటే ఇలా మాట్లాడేవారు కాదన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంలో అందరూ అవాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. ఫేక్ వీడియోలు సృష్టించిన వారిపై ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ వేయగానే.. అందరూ వాటిని డిలీట్ చేశారని తెలిపారు. హరియాణా ప్రజలను ప్రధాని మోదీ తప్పుదోవ పట్టిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని దూషించాలని మోదీ ఈ విధంగా మాట్లాడుతున్నారు. తెలిసీ తెలియని సమాచారంతో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలు మీ కార్యాలయం ద్వారా తెలుసుకొని మాట్లాడండి. సన్న బియ్యం, భూభారతి లాంటి మంచి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. బీసీ ప్రధాని అంటారు కదా.. మరి బీసీ కులగణన మీద మోదీ ఎందుకు మాట్లాడటం లేదని ఎంపి చామల ప్రశ్నించారు.

# శ్రీవారిని దర్శించుకున్న పవన్ సతీమణి

## కుమారుడికి ప్రాణాపాయం తప్పడంతో మొక్కులు

తిరుమల : ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ఆమెకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత అన్నా లెజినోవా అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. తమ కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడటంతో అన్నా లెజినోవా శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆదివారం సాయంత్రమే ఆమె తిరుమలకు చేరుకున్నారు. స్థానిక గాయత్రీ నిలయంలో ఆమె బస చేశారు. క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ.. తొలుత ఆమె శ్రీభూవరాహస్వామి ఆలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద ఉన్న కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అన్యమతస్థురాలు కావడంతో మొదట అతిథిగృహంలో డిక్లరేషన్‌పై సంతకం చేశారు.

# రౌడీషీటర్ దారుణ హత్య

హైదరాబాద్ : హైదరాబాద్ పాతబస్తీలో ఓ రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతడిని నడిరోడ్డుపై కత్తులతో పొడిచి హత్యచేశారు. ఫలక్‌నుమా రౌడీ షీటర్ మసీయుద్దీన్‌ను గుర్తు తెలియని వ్యక్తి హత్యచేశారు. ఆదివారం రాత్రి రెయిన్ బజార్‌లో అతనిపై కత్తులతో డాదిచేసి చంపేశారు. అయితే పాత కక్షల కారణంగా అతడి ప్రత్యర్థులే యుద్దీన్‌ను హత్యచేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కాగా, మసీయుద్దీన్‌కు మూడు రోజుల క్రితమే పెండ్లి అయినట్టు తెలుస్తున్నది.

# ఆస్పత్రి నిర్మాణానికి లోకేశం శంకుస్థాపన

## హామీ నిలబెట్టుకున్నందుకు స్థానికుల హర్షం

మంగళగిరి : మంత్రి నారా లోకేశ్ మరో హామీని నిలబెట్టుకొన్నారు. పాదయాత్రలో చెప్పినట్లుగా మంగళగిరి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రికి ఆయన ఆదివారం శంకుస్థాపన చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఒక్కో హామీని నెరవేరుస్తున్నారని మంత్రిని అభినందించారు. చినకాకానిలో ఆయన ఆసుపత్రికి భూమి పూజ చేశారు. ఏడున్నర ఎకరాల్లో ఈ ఆసుపత్రిని నిర్మించ నున్నారు. అందుకోసం రూ. 52 కోట్లు ఖర్చు చేయనున్నారు. దేశంలోనే అత్యున్న స్థాయిలో ఈ ఆసుపత్రి ఉండాని లోకేశ్ ఆకాంక్షించారు. ఏడాదిలోపు ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రికి ధీటు-గా ఈ 100 పడకల ఆసుపత్రి ఉంటుందన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి

## కడప జిల్లాలో ముగ్గరు.. జనగామ జిల్లాలో ముగ్గురు దుర్మరణం

జనగామ : తెలుగు రాష్ట్రాల్లో రోడ్లు రక్తమోడాయి. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఒంటిమిట్ట నడింపల్లి వద్ద జీపు అతివేగంగా వచ్చి.. ఆర్టీసీ బస్సుతో పాటు పోలీస్ వాహనాన్ని ఢ కోట్టింది. ప్రమాదంలో జీపులో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఘటన స్థలంలోనే మృతి చెందారు. మూడు వాహనాలు ఢీ కొని ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి వైపు నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన స్కార్పియో వాహనం.. ఆర్టీసీ బస్సు, పోలీసు రక్షక వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో స్కార్పియోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులను నంద్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వారిగా గుర్తించారు. పోలీసు వాహనంలో ఉన్న కానిస్టేబుల్ రఘునాథరెడ్డితోపాటు- డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని కడప రిమ్స్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. స్కార్పియో వాహనం నుజ్జునుజ్జయింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఒంటిమిట్ట, రాజంపేటకు చెందిన పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే తెలంగాణలోని జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ శివారు జాతీయ రహదారిపై లారీని వెనక నుంచి కారు ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ప్రమాద స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. హనుమకొండ నుంచి హైదరాబాద్ కియా కారు వెళు తున్నట్లు- పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు




## హిట్ యూనివర్స్‌లో హిట్ ద థర్డ్ కేస్

హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈసినిమా సిద్ధమవుతోంది. శ్రీనిధి శెట్టి కథానాయిక. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. వరుస హత్యలు.. అర్జున్ వాటిని ఎలా ఛేదించాడు అనే కోణంలో ఈ సినిమా సాగనుందనేది ప్రచార చిత్రాలు చూస్తే తెలుస్తోంది. అర్జున్ సర్కార్‌గా నాని సంభాషణలు, నటన విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయి. 'హిట్ 1, 2'తో పోలిస్తే ఇది చాలా వైల్డ్‌గా ఉన్నట్లు అర్థమవుతోంది. వేసవి కానుకగా మే 1న ఇది విడుదల కానుంది. ఇక ట్రైలర్ విడుదల కార్యక్రమం వైజాగ్‌లో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాని పాల్గొని అభిమానులతో ముచ్చటించారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వైజాగ్‌తో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడారు. ఈ ప్రాంతవాసులు తనని అల్లుడిగా చూస్తుంటారని చెప్పారు. అభిమానులను ఉద్దేశించి మీ ఎనర్జీ చూస్తుంటే సాయంత్రం వరకూ ఇక్కడే ఉండాలని ఉంది. 15 ఏళ్ల క్రితం నా పెళ్లికి ముందు ఒక అమ్మాయిని కలవడానికి వైజాగ్ వచ్చేవాడిని. ఆ తర్వాత ఆమెనే పెళ్లి చేసుకున్నా. గత 15 ఏళ్ల నుంచి మిమ్మల్ని కలవడానికి వస్తున్నా. అప్పుడు వచ్చిందీ ప్రేమ కోసమే.. ఇప్పుడు వస్తోందీ ప్రేమ కోసమే. ఇక్కడి వారితో అంతటి అనుబంధం ఏర్పడింది. వేరే ఊర్లకు వెళ్తే అక్కడివారు నన్ను ఒక అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ వైజాగ్ వాళ్లు మాత్రం నన్ను అల్లుడిలాగే చూస్తారు. అది నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది. మేమంతా ఒక అద్భుతమైన చిత్రాన్ని అందించనున్నాం. ఇది కొత్త జానర్ సినిమా. మే 1వ తేదీన మనం గెలుస్తాం. నాని యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వారంతా ఒకటో తేదీ థియేటర్లకు వచ్చేయండి. నాని లవ్ స్టోరీలు, ఫీల్‌గుడ్, ఫన్ చిత్రాలు చేయాలనుకునేవారు ఆరోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. నాని అన్నిరకాల చిత్రాల్లో యాక్ట్ చేయాలనుకునే వారు మా చిత్రాన్ని ఎంజాయ్ చేయండని సరదాగా అన్నారు.



## ఆలోచించి సినిమా చేస్తా

### నెటిజన్ కామెంట్స్‌కు నిధి ఘాటు రిప్లై

సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద అప్పుడప్పుడూ నెటిజన్లు ఇబ్బంది పెట్టే కామెంట్లు చేయడం మనం చూస్తూనే ఉంటాం. కొన్ని సార్లు సెలబ్రిటీలు వాటిని సీరియస్ గా తీసుకుని స్పందిస్తూ ఉంటారు. ఇప్పుడు నిధి అగర్వాల్ కూడా ఇలాగే సీరియస్‌గా స్పందించింది. తాజాగా ఓ పేజీలో నిధి గురించి పోస్టు చేశారు. దానిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. నిధి అగర్వాల్ ను శ్రీలీలతో పోలుస్తూ కామెంట్ చేశాడు. శ్రీలీల ఇప్పటికే చాలా సినిమాలు చేస్తోందని.. నిధి మాత్రం ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఏం చేసింది అంటూ ప్రశ్నించాడు. ఈ కామెంట్ కు స్వయంగా నిధి అగర్వాల్ సీరియస్ గా స్పందిస్తూ అతనికి లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చి పడేసింది. ఆమె స్పందిస్తూ.. 'ఇస్మార్ట్ శంకర్ తర్వాత హీరో సినిమా చేశాను. తమిళంలో మూడు సినిమాలు చేశాను. హరిహర వీరమల్లు సినిమాకు సైన్ చేశాను. ఆతృతతో సినిమాలు చేయాలని లేదు. ఆలోచించి మంచి సినిమాలు చేయాలని చూస్తున్నాను. నా గురించి నువ్వు అంత -టె-న్షన్ పడకు. నీ పని చూసుకో బ్రదర్' అంటూ కౌంటర్ ఇచ్చింది నిధి అగర్వాల్. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిధి అగర్వాల్ నుంచి త్వరలోనే హరిహర వీరమల్లు సినిమా రాబోతోంది. దానిపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇది పాన్ ఇండియా సినిమాగా వస్తోంది. ఇది హిట్ అయితే నిధికి మళ్లీ అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉంటుంది.



## ఇప్పట్లో పెళ్లి ప్రస్తావన లేదు: తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇటీవల పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోతున్న ఈ భామ ఐటమ్ సాంగ్స్ చేస్తూ అదరగొడుతుంది. అయితే తమన్నా కొద్ది రోజులుగా విజయ్ వర్మతో రిలేషన్‌లో ఉంది. కాని ఇటీవల అతనికి బ్రేకప్ చెప్పినట్టు- సమాచారం. విజయ్ వర్మతో డేటింగ్ వరకు ఓకే, పెళ్ళికి సిద్ధంగా లేనని చెప్పడంతో అతనితో తమన్నా బ్రేకప్ చేసుకుందని వార్తలు వినిపించాయి. అయితే తమన్నా ఇప్పుడు ఓదెల2 చిత్ర ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ఇందులో శివశక్తి రోల్‌లో డిఫరెంట్ పాత్రలో కనిపించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పెళ్లిపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. మీరు పెళ్లెప్పుడు చేసుకోబోతున్నారని ఇంటర్వ్యూలో అడగ్గా.. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. తమన్నా సమాధానం విని అందరు ఆశ్చర్యపోతున్నారు. ఇక తమన్నా కొంతకాలంగా బాలీవుడ్ నటు-డు విజయ్ వర్మతో ప్రేమలో మునిగి తేలింది.. వీరిద్దరికీ బ్రేకప్ అయ్యిందంటూ వార్తలు హల్చల్ చేశాయి. దీనిపై ఇద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. ఇటీవల వేర్వేరుగా ఈ ఇద్దరు ఫంక్షన్స్ కి , పార్టీలకి హాజరవుతున్నారు. దీంతో వారిద్దరు విడిపోయారని భావిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సైతం ఇద్దరికీ బ్రేకప్ అయ్యిందనే వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. ఆఫర్లు లేకపోవడంతోనే చిన్న సినిమాల్లో నటిస్తున్నారా? అనే ప్రశ్నకు తమన్నా బదులిస్తూ.. తన దృష్టిలో చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదని.. కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా అవుతుందని.. లేకుంటే చిన్న సినిమా అవుతుందని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకూ సినిమాల్లో అమ్మాయిల్ని డాక్టర్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా డిఫరెంట్ రోల్స్‌లో చూశాం. కానీ శివశక్తి రోల్‌ను ఎవరూ స్క్రీన్‌పై చూపించలేదు. ఇది ఓ పెద్ద బాధ్యత. శివశక్తులు ఎలా ఉంటారో ప్రజలకు తెలియాలి. ఈ సినిమా చూస్తే అసలు ఎందుకు తీశామో వారికి అర్థమవుతుందని చెప్పారు.




## కృత్రిమ మేథతో చక్రి స్వర రూపకల్పన

### మాస్ జాతరలో స్పెషల్ అట్రాక్షన్

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'తు మేరా లవర్'ను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన 'తు మేరా లవర్' గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీత్రో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో 'తు మేరా లవర్' గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇడియట్'లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ 'చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే' పాటకు ట్రిబ్యూట్ గా మలిచిన 'తు మేరా లవర్' అభిమానులకు విందు భోజనంలా ఉంది. దీనిని ఒక ప్రత్యేకమైన సంగీత నివాళిగా మార్చడానికి నిర్మాతలు కృత్రిమ మేధస్సుని ఉపయోగించి దివంగత సంగీత దర్శకుడు చక్రి స్వరాన్ని తిరిగి సృష్టించారు. రవితేజ శైలి ప్రత్యేక డ్యాన్స్ స్టెప్పులు, శ్రీలీల అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఈ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కుంటోంది.




## తల్లీ తరయులుగా

### విజయశాంతి, కళ్యాణ్ రామ్

విజయశాంతి, నందమూరి కల్యాణ్‌రామ్ తల్లీ కుమారులుగా నటించిన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఇది రానుంది. ఏప్రిల్ 18న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మీడియాతో ముచ్చటించారు. విజయశాంతితో ఫైట్స్ చేయించడానికి ఎలా ఒప్పించారని అడగ్గా.. కథ వినగానే 'నేను రెడీ' అని చెప్పారు. తన పాత్రలో కొన్ని మార్పులు చెప్పారు. ఒక సన్నివేశంలో ఆమె బురదలో 2 గంటలు ఉండాలి. ఆ సీన్ తర్వాత ఆమెకు జ్వరం వచ్చింది. అయినా తర్వాత సన్నివేశంలో అలానే నటించారు. అమ్మ కోసం మనం ఎన్ని త్యాగాలు చేయొచ్చు అనేది చూపించాం. క్లైమాక్స్‌లో కన్నీళ్లు ఆగవు అంటే కథ విషాదాంతం అవుతుందని కాదు.. ఎమోషన్స్ అలా ఉంటాయి. మొదట మాస్ సినిమా చేయాలని అనుకున్నా. హీరో పాత్ర రాసుకున్న తర్వాత తల్లి పాత్ర రాశా. అమ్మ పుట్టినరోజు ఎంత ముఖ్యం అనే పాయింట్ తీసుకొని కథ రాసుకున్నాం. ఆ క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా ఉండాలని విజయశాంతిని తీసుకున్నాం. ఆవిడ కూడా సలహాలు ఇచ్చారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్, విజయశాంతి ఇద్దరూ సినిమాపై ప్రశంసలు కురిపించారు. వాళ్లు సినిమాను చూశారు. కనెక్ట్ అయ్యారు. ఈ సినిమాలో భావోద్వేగాలు హైలైట్. ఇది కామెడీ, యాక్షన్ సినిమా అని నేను చెప్పను. ఎమోషనల్ మూవీ. పాటలు కూడా ఎక్కువ ఉండవు. నిర్మాతలు కూడా చాలా సపోర్ట్ చేశారు. ఎక్కడా రాజీపడలేదు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి'లో ఆడియన్స్‌కు ఏం చూపించనున్నారు? తల్లీ కుమారులు ఎలా ఉండాలో చూపించాం. కొంత వయసు వచ్చాక అమ్మ తనకు సంబంధించిన విషయాలు మర్చిపోతుంది. ఆ విషయాలు మనం గుర్తుపెట్టుకోవడం ఎంత ముఖ్యమో చూపించాం. మన చిన్నప్పుడు అమ్మ మన పుట్టినరోజు సెలబ్రేట్ చేయించడం సెలబ్రేషన్.. మనం పెద్ద అయ్యాక అమ్మ పుట్టినరోజును సెలబ్రేట్ చేయడం ఎమోషన్. ఇందులో కల్యాణ్ రామ్, విజయశాంతి ఇద్దరూ పోటీపడి నటించారని వివరించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com